


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 6 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 100 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అసెంబ్లీకి రమ్మంటే భయమెందుకు

చర్చటంలే ప్రెస్ క్లబ్‌లో పెడతారా

బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ జగ్గారెడ్డి



## చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో

# కఠిన శిక్షలు

-సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తలు
-లైంగిక వేధింపుల నుంచి పూర్తిస్థాయి రక్షణకు చర్యలు
-పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం
-లైంగిక దాడులపై సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూలై5:**
చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న





## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు

ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భట్టి



**హైదరాబాద్,జూలై5:**
అవకాశం ఉన్న ప్రతిచోట మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందని చెప్పారు. ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఆర్టీసీకి అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. తొలి నెల అద్దె కింద రూ.1.49 కోట్లు- ఆయా సంఘాలకు.. మంత్రులు

## మంత్రి సీతక్కకు వచ్చిన మావోల లేఖ ఫేక్

**వరంగల్,జూలై5:**
మంత్రి సీతక్కకు వార్నింగ్ ఇస్తూ వారం క్రితం మావోయిస్టులు విడుదల చేసిన లేఖ ఫేక్ అని తేలింది. ఇలాంటి లేఖ ఏదీ తాము రాయలేదని ఇప్పుడు మావో అధికార ప్రతినిధి పేరుతో ఓ లేఖ విడుదలయ్యింది. ఆ లేఖ మేం రాయలేదంటూ మరో లేఖ విడుదల చేయడంతో ఫేక లేఖ ఎవరిదన్నది ఇప్పుడు బయటపడాల్సి ఉంది.



## స్టాంప్ సవరణ చట్టం కోసం

# కసరత్తు

అసెంబ్లీలో సవరణకు నిర్ణయం -అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి



హైదరాబాద్,జూలై5:
రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సాధారణ ప్రజలకు నష్టం కలిగించకుండా వ్యాపార ఒప్పందాలపై పారదర్శకత ఉండేలా స్టాంప్ విధానాన్ని అమలు చేయాలనుకుంటున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇందుకు అనుగుణంగా తెలంగాణ సవరణ బిల్లు-2025ను తీసుకురావాలని నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును తీసుకువచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ సవరణ బిల్లుపై శనివారం నాడు డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి

## అసెంబ్లీలోనే చర్చిద్దాం రండి

ఏ అంశమైనా చర్చకు మేం సిద్ధం
బనకచర్ల కావచ్చు..మరేదైనా కావచ్చు
ప్రెస్‌క్లబ్ కాదు..అసెంబ్లీలో సరైన వేదిక
కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం స్పందన

**హైదరాబాద్,జూలై5:**
ఏ అంశమైనా చర్చకు అసెంబ్లీ దేవాలయం లాంటిదని, అక్కడే అన్ని విషయాలు చర్చించడానికి ప్రబుత్వం సిద్దంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బనకచర్ల , రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ శాసనసభ స్పీకర్‌కి లేఖ రాస్తే అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. విదేశాలకు వెళ్లడంతో ఈ విషయం కేటీఆర్‌కి తెలియకపోవచ్చని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే దేవాలయం లాంటి అసెంబ్లీలో చర్చ జరగాలని అన్నారు. ఎక్కడో ప్రెస్‌క్లబ్‌లో ఇలాంటి చర్చలు సహేతుకం కాదన్నారు.



## ట్రంప్ సుంకాలకు తలొగ్గుతారు

పీయూష్ గోయల్ వ్యాఖ్యలకు రాహుల్ కౌంటర్

న్యూఢిల్లీ,జూలై5:
ట్రంప్ సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని.. తన మాటలు నమ్మకపోతే రాసిపెట్టుకోవాలని విపక్షనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. అమెరికాతో





భారీ వర్షాలు వరదలతో హిమాచల్

# అతలాకుతలం

వరదలతో కొట్టుకుపోయిన రోడ్లు, భవనాలు, వంతెనలు
ఇప్పటికే 72 మంది మృతి చెందారని వెల్లడి
700 కోట్లకు పైగానష్టం వాటిల్లిందన్న సిఎం సుఖ్వీందర్

# చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు




తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను అభినందిస్తున్నా.. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని వివరించారు. పోక్సో చట్టం, జ్యువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని ప్రక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలని సిఎం అన్నారు. గౌరవ న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీ-లు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టు-గా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలని అన్నారు.



## స్టాంప్ సవరణ చట్టం కోసం

# కసరత్తు

కార్యాలయ ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి. ఎస్.లోకేష్ కుమార్, న్యాయ వ్యవహారాల కార్యదర్శి రెండ్ల తిరుపతి, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, ముఖ్యమంత్రి కార్యాలయ ఒఎస్డి వేముల శ్రీనివాస్ తదితరులతో సమావేశం నిర్వహించారు.

భారతీయ స్టాంపు చట్టం 1899 ప్రకారం, తెలంగాణ పరిధిలో నాలుగు సెక్షన్లను మరియు 26 ఆర్టికల్స్ ను సవరించుట కొరకు 2021 సంవత్సరంలో శాసనసభలో సవరణ బిల్లును ఆమోదించి కేంద్రప్రభుత్వం ఆమోదం కొరకు పంపడం జరిగిందని అయితే ఈ బిల్లుపై కేంద్రం వ్యక్తం చేసిన అభ్యంతరాలకు సమాధానం ఇచ్చినప్పటికీ 2023 జనవరిలో భారత ప్రభుత్వం ఈ సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపించడం జరిగిందని ఈ సందర్భంగా అధికారులు మంత్రి దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2021లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లును ఉపసంహరించుకొని ప్రస్తుత కాలానికి అనుగుణంగా 2025 సవరణ బిల్లును తీసుకురావాలని నిర్ణయించినట్లు- వెల్లడించారు. సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని, నిబంధనలు కట్టుదిట్టమైన రూపంలోకి తీసుకురావడం కొత్త ఒప్పందాలకు చట్టబద్ధత కల్పించడం లక్ష్యంగా బిల్లును రూపొందించాలని అలాగే పాత చట్టంలో లేనివాటిని కొత్త చట్టం పరిధిలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని సూచించారు. సామాన్య మధ్యతరగతి ప్రజానీకంపై ఎలాంటి భారం పడకుండా ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా శాస్త్రీయ పద్ధతిలో భూముల ధరల సవరణ జరగాలన్నారు. ఏఏ ప్రాంతాల్లో ఎక్కువ వ్యత్యాసం ఉంది అక్కడ హేతబద్ధంగా ఎంత శాతం పెంచేందుకు అవకాశం ఉంది తదితర అంశాలపై లోతైన అధ్యయనం చేయాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం మహిళాభ్యుదయం కోసం ఎన్నో చర్యలు చేపడుతోందని దీనిలో భాగంగా మహిళలకు స్టాంప్ డ్యూటీ- తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని అలాగే కొత్త, పాత అపార్ట్‌మెంట్ లకు స్టాంప్ డ్యూటీ- ఒకే విధంగా ఉందని పాత అపార్ట్ మెంట్‌లకు రిజిస్ట్రేషన్ తేదీలను పరిగణనలోకి తీసుకొని స్టాంప్ డ్యూటీ- తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని ఈ రెండు అంశాలపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి విధివిధానాలపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.

## భారీ వర్షాలు వరదలతో హిమాచల్

# అతలాకుతలం



సిమ్లా,జూలై5: హిమాచల్ ప్రదేశ్‌లో రుతుపవనాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వీటి ప్రభావంతో కురుస్తున్న కుండపోత వర్షాలతో హిమాచల్ ప్రాంతంలో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. కొండచరియలు విరిగి పడుతున్నారు. ఇప్పటివరకూ 72 మంది మృతి చెందారు. 40 మంది గల్లంతయ్యారు. ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా 500కి పైగా రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో వరద సహాయక చర్యలు ముమ్మరం కొనసాగుతున్నాయి. 7 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని అంచనా నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ఈ ఏడాది భారీ వర్షాలతో హిమాచల్ ప్రదేశ్ అతలాకుతలమవుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మిక వరదలు, భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుండి కనీసం 72 మంది ప్రాణాలు కోల్పోయారని, 40 మంది గల్లంతయ్యారని, 100 మందికి పైగా గాయపడ్డారని ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు నివేదించారు. రాష్ట్రంలో 14 ప్రాంతాల్లో భారీ వర్షాలు సంభవించాయని, మౌలిక సదుపాయాలను తీవ్రంగా దెబ్బతీశాయని ముఖ్యమంత్రి సుఖు చెప్పారు. రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ సెంటర్ ప్రాథమిక అంచనాల ప్రకారం, భారీ వర్షాల వల్ల కలిగిన నష్టం రూ.541 కోట్లుగా అంచనా వేయగా, వాస్తవ నష్టాలు రూ.700 కోట్లకు దగ్గరగా ఉండవచ్చని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నష్టానికి సంబంధించి ఇంకా నివేదికలు వస్తున్నాయి. అనేక భవనాలు, రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. కాంగ్రా, సిర్మౌర్, మండి జిల్లాల్లో ఆదివారం అతి భారీ నుండి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని స్థానిక వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇక ఇవాళ, సోమ, మంగళవారాల్లో ఉనా, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, చంబా, సోలన్, సిమ్లా, కులు జిల్లాలకు కూడా ఆరంజ్ అలర్ట్స్ జారీ చేశారు. ఆరంజ్ అలర్ట్ తీవ్రమైన వాతావరణ ముప్పును సూచిస్తుంది. జిల్లాల వారీగా మృతుల సంఖ్య వివరాలు చూస్తే, మండిలో డజనుకు పైగా చనిపోగా, 40 మంది తప్పిపోయినట్లు- సమాచారం. కాంగ్రా జిల్లాలో 13 మంది మరణించారు. చంబా జిల్లాలో 6 గురు, సిమ్లా జిల్లాలో 5 మంది, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, కిన్నౌర్, కులు, లాహౌల్ స్పితి, సిర్మౌర్, సోలన్, ఉనాలో కూడా మరణాలు సంభవించాయి. ఇప్పటికే పలు మార్లు రెడ్, ఆరంజ్ రెయిన్ అలర్ట్స్ జారీ చేశారు.



# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

ఈ నెల 8న అన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించాలి. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధి గురించి చర్చించాలి. గ్రామాలు, మండలాల్లో మహిళా సమాఖ్య సమావేశాలు ఏర్పాటు- చేయాలి. ఈనెల 10 నుంచి 16 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు ఉంటాయి. వడ్డీ లేని రుణాల నగదును చెక్కుల రూపంలో అందిస్తాం. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంపై ప్రజలకు వివరించాలని భట్టి విక్రమార్క తెలిపారు. భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, సీతక్క అందించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఐదేళ్లలో వారికి రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలనేది లక్ష్యమన్నారు.

## మంత్రి సీతక్కకు వచ్చిన మావోల లేఖ ఫేక్

మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ మావోయిస్టులు రిలీజ్ చేసిన లేఖపై మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ క్లారిటీ- ఇచ్చారు. ఈ మేరకు ఒక అధికారిక పత్రికా ప్రకటన విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ- పేరుతో 26.06.2025న మంత్రి సీతక్కపై వచ్చిన తాము రాయలేదని.. మా పార్టీకీ, ఆ లేఖకు ఎలాంటి సంబంధం లేదని తాజా లేఖలో స్పష్టం చేశారు. అలాగే మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావ్ అలియాస్ లొంగుబాటులో వాస్తవం లేదని తెలిపారు.

## అసెంబ్లీలోనే చర్చిద్దాం రండి

అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సవాల్ చేయాల్సిన కేటీఆర్ ప్రెస్ క్లబ్‌లో చర్చ చేద్దాం అంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రెస్ క్లబ్‌లో చర్చ చేయడం సరైన విధానం కాదు. తెలంగాణ ప్రజానీకానికి తెలియాలంటే అసెంబ్లీలోనే చర్చ జరగాలి. చర్చకు మేము సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నా.. చర్చ బషీర్ బాగ్‌లో కాదు శాసన సభలో చేద్దాం. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేయండని కేసీఆర్‌తో లేఖ రాయించండని సూచించారు. బనకచర్లకు పునాది వేసింది బీఆర్ఎస్.. బేసిన్లు, భేషజాలు లేవని ఏపీకి నీటిని కట్టబెట్టింది ఆ పార్టీనేనని ఆరోపించారు. గతంలో ఏపీ మాజీ సీఎం జగన్‌తో నీటి ఒప్పందాలు చేసుకుంది ఎవరని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు, బనకచర్లపై అప్పుడు మౌనంగా ఉన్నది ఎవరని నిలదీశారు. తెలంగాణకు అన్యాయం చేసింది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీనేనని విమర్శించారు. ఇవన్నీ మరచి సవాళ్లు చేస్తే ప్రజలు నమ్మరని అన్నారు. అలాగే కేసీఆర్ను అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనమని చెప్పండన్నారు. మేము చర్చకు భయపడే వాళ్లం కాదన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట సవాళ్లు చేయడం ఏంటని ఫైర్ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి చూపిస్తామని కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.

# ట్రంప్ సుంకాలకు తలొగ్గుతారు

వాణిజ్య ఒప్పందంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప చేసేదేమీ ఉండదని రాహుల్ పేర్కొన్నారు.

మూడు నెలల క్రితం భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. 90 రోజుల విరామం తర్వాత అది అమల్లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగిఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. సమయం దాటిపోతున్నా ప్రధాని మోదీ సుంకాల తగ్గింపునకు అగ్రరాజ్యంతో ఎటువంటి చర్చలు జరపట్లేదని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ఇలాగే నిశ్శబ్దంగా ఉండి చివరికి ట్రంప్ విధించిన సుంకాలకు తలొగ్గడం తప్ప వేరే దారి ఉండదని వ్యాఖ్యానించారు.

## వారసత్వ ఆస్తి కేసులో సైఫ్‌కు చుక్కెదురు

### ఎనిమీ ప్రాపర్టీపై వేసిన కేసు కొట్టివేత



భోపాల్,జూలై5 దివంగత క్రికెటర్ పటౌడీ కుమారుడు బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కు మధ్యప్రదేశ్ హైకోర్టులో చుక్కెదురైంది. మధ్యప్రదేశ్‌లోని తన పూర్వీకుల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా పేర్కొనాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సైఫ్ అలీఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టి వేసింది. ఈ ఆస్తికి సంబంధించి ప్రభుత్వానికి హక్కులు సంక్రమిస్తాయి. ఎనిమీ ప్రాపర్టీ కింది ఇవి దఖలు పడ్డాయి. దీనిని సవాల్ చేస్తూ వేసిన పిటిషన్ తిరస్కరణకు గురయ్యింది. సైఫ్ కుటుంబానికి చెందిన రూ.15వేల కోట్ల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా నిర్ణయిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా ఈ విషయంపై మరోసారి విచారణ జరపాలని, ఏడాదిలోగా తుది నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. తాజా పరిణామంతో ఆ ఆస్తుల యాజమాన్య హక్కులపై సందిగ్ధం నెలకొంది. భోపాల్‌లో సైఫ్ కుటు-ంబానికి అతడి నాన్నమ్మ సాజిదా సుల్తాన్ నుంచి పలు విలాసవంతమైన భవంతులు వారసత్వంగా వచ్చాయి. భోపాల్ చివరి నవాబు హమీదుల్లా ఖాన్ కుమార్తె సాజిదా. ఆయన పెద్ద కుమార్తె అబీదా సుల్తాన్ దేశ విభజన నేపథ్యంలో 1950లో పాకిస్థాన్‌కు వలస వెళ్లారు. సాజిదా ఇక్కడే నివసిస్తూ పటౌడీ నవాబు అయిన ఇఫ్తిఖర్ అలీఖాన్(సైఫ్ తా)ను వివాహమాడారు. సాజిదాకు ఆమె తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తులు కాలక్రమంలో ఆమె వారసులైన సైఫ్ కుటు-ంబానికి దక్కాయి. అయితే హమీదుల్లాకు చట్టబద్ధ వారసురాలు అబీదా మాత్రమే అని, ఆమె పాక్‌కు వలస వెళ్లినందువల్ల ఎనిమీ యాక్ట్ ప్రకారం ఆ ఆస్తులను కాందిశీకుల ఆస్తులుగా గుర్తిస్తున్నట్లు కస్టోడియన్ ఆఫ్ ఎనిమీ ప్రాపర్టీ కార్యాలయం 2015లో ప్రకటించింది. దీన్ని సవాలు చేస్తూ సైఫ్ కుటుంబసభ్యులు మధ్యప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా దీనిని కోర్టు తిరస్కరించడంతో ఇక ఆశలు వదులుకోవాల్సిందే.

## యదగిరిగుట్టలో వైభవంగా గిరి ప్రదక్షిణ

### స్వాతి నక్షత్రం సందర్భంగా నిర్వహణ

యాదగరిగుట్ట,జూలై5:

తెలంగాణలో ప్రసిద్ధి చెందిన యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో శనివారం వందలాది మందిభక్తులు గిరిప్రదక్షిణం సాగించారు. నమో నారసింహా అంటూ ఉత్సాహంగా గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. శ్రీనరసింహస్వామి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా శనివారం ఉదయం గిరి ప్రదక్షిణ జరిగింది. భక్తుల జయజయ ధ్వానాల మధ్య గిరి ప్రదక్షిణ కార్యక్రమం వైభవంగా జరిగింది. తొలుత వైకుంఠ ద్వారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం.. కొండ చుట్టూ తిరిగారు. ప్రత్యేక ఆరాధనలో భాగంగా స్వాతి నక్షత్రం సందర్భంగా గర్భాలయంలోని మూలవరులకు అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా శ్రీవేంకటేశ్వర అన్నమాచార్య సేవా ట్రస్ట్ బృందం ప్రదర్శించిన భరత నాట్యం ఆకట్టుకుంది. ఆధ్యాత్మిక చింతనతో క్షేత్ర సందర్శనకు వచ్చే భక్తులకు మానసిక ఉల్లాసం అందించే లక్ష్యంగా దేవస్థానం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. శనివారం కావడంతో గుట్టైన భక్తుల కోలాహలం కనిపించింది.

# అసెంబ్లీకి రమ్మంటే భయమెందుకు

హైదరాబాద్,జూలై5: తీవ్ర విమర్శలు, ప్రతివిమర్శలతో తెలంగాణ రాజకీయాలు వేడెక్కుతున్న క్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో చర్చ జరగాలన్న సీఎం రేవంత్ రెడ్డి పిలుపుపై బీఆర్ఎస్ నేతలు చర్చకు భయపడుతున్నారని, అసెంబ్లీని తప్పించుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణలో విచిత్రమైన పరిస్థితి కనిపిస్తోంది. ప్రతిపక్ష పార్టీలు అధికార పక్షాన్ని అసెంబ్లీ పెట్టాలని కోరుతాయని, కానీ అందుకు విపక్ష బిఆర్ఎస్ సిద్దంగా లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ పెడతా, ప్రతిపక్ష నాయకుడు రావాలి అంటున్నాడు, కానీ కెసిఆర్ అందుకు సిద్ధంగా లేడని జగ్గారెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ చర్చను పక్కనపెట్టి ప్రెస్ క్లబ్‌కు, బోట్స్ క్లబ్‌కు రావాలని కేటీఆర్ పిలవడాన్ని ఆయన ఎద్దేవా చేశారు. ఇంకా రెండు రోజులు గడిస్తే... కల్లు దుకాణం దగ్గర రా అంటాడేమో కేటీఆర్, అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడి స్థానంలో సెకండ్ బెంచ్ నాయకులు మాట్లాడుతుండటాన్ని కూడా జగ్గారెడ్డి తీవ్రంగా ఖండించారు. కేటీఆర్, హరీష్‌రావు లాంటి నేతలు మొదటి బెంచ్‌కు చెందకుండా సెకండ్ బెంచ్‌లో ఉంటూ మాట్లాడుతున్నారు. అసలు అసెంబ్లీలో చర్చకు రావాలంటే వీళ్లెందుకు మధ్యలో వస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్, కేసీఆర్ గతంలో ఆంధ్రావారిపై చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, ఇప్పుడు వారి తీరుపై ప్రశ్నించారు. 'ఆంధ్రోళ్లను తిట్టింది నువ్వే. కాళ్లకు ముళ్ళు గుచ్చుకుంటే నోటితో తీయమన్నది కేసీఆర్. కానీ ఇప్పుడు నీళ్లను దొంగతనం చేసినవాళ్లను ఇంటికి పిలిచి మీటింగ్ పెడుతున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పాలన కొనసాగిందని, ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఆరోపించారు. మా ఫోన్లు వింటూ మీరు పరిపాలించారు. ఇప్పుడు అదే మీ ఇంట్లో జరిగితే కోపం రాకుండా ఉంటుందా? అని ప్రశ్నించారు. ఇక చంద్రబాబు, కేసీఆర్ మధ్య సంబంధాన్ని గుర్తు చేస్తూ... 'కేసీఆర్ కూడా చంద్రబాబుకే శిష్యుడు. ఇద్దరూ యూత్ కాంగ్రెస్‌లో పనిచేశారు. రేవంత్ మీద చంద్రబాబు కోవర్ట్ అన్న ఆరోపణల ముందు... మీ గతాన్ని కూడా గుర్తు పెట్టుకోండని అంటూ విమర్శలు చేశారు. కేసీఆర్ పాలనలో చేసిన పద్ధతులకు రేవంత్ ఇంకా ఓపికగా స్పందిస్తున్నారని, ఆయన గడ్డం పట్టుకుని మాట్లాడుతున్నారు. అసెంబ్లీలో చర్చ చేద్దామంటే... బయట వేదికలు ఎందుకని అన్నారు.

# బండి సంజయ్ ని కలిసిన నెల్లూరి...

## పార్టీ అభివృద్ధిపై విస్తృత చర్చ. ..
## బండిని సన్మానించిన జిల్లా నేతలు..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 5( అక్షరంన్యూస్)**

భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు హైదరాబాద్‌లో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌ను ప్రత్యేకంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఖమ్మం జిల్లాను ప్రాతినిధ్యం వహిస్తూ పార్టీని బలోపేతం చేయడంలో తమ నిబద్ధతను స్పష్టం చేశారు. ఈ భేటీలో ఖమ్మం జిల్లాలో బీజేపీ కార్యకలాపాలు, పునాదులు బలోపేతం చేయాల్సిన అవసరాలు, బూత్ స్థాయిలో కేడర్ నిర్మాణం, స్థానిక నాయకత్వ శక్తిని పెంపొందించడం, యువతను ఆకర్షించే కార్యక్రమాలు నిర్వహించాల్సిన విషయాలు చర్చకు వచ్చాయి.బండి సంజయ్ మాట్లాడుతూ, “పార్టీని గ్రామీణ స్థాయిలో విస్తరించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త చొరవ చూపాలి. కేంద్ర పథకాలను ప్రజలకు చాటిచెప్పే బాధ్యత మనపై ఉంది. ప్రతి నియోజకవర్గం బలంగా మారాలంటే స్థానిక నేతలు బాధ్యతతో పని చేయాలి,” అని సూచించారు. ఈ సమావేశం ఎంతో సానుకూల వాతావరణంలో జరిగింది. పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న జిల్లా నాయకుల సహకారం వల్లే బీజేపీ తెలంగాణలో దూసుకెళ్తోందని బండి సంజయ్



పేర్కొన్నారు. నెల్లూరి కోటేశ్వరరావు చూపిన మర్యాద, ఇచ్చిన అభినందనల పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మున్నా రవికుమార్, గంట్యాల విద్యాసాగర్ , మందడపు సుబ్బారావు, నెల్లూరు బెనర్జీ తదితరులు ఉన్నారు.

## భాజపా నూతన రాష్ట్ర అధ్యక్షుడు ను కలిసిన నెల్లూరి...



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 5 (అక్షరంన్యూస్)**

తెలంగాణ బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్. రామచంద్రరావు బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు శనివారం హైదరాబాద్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సభను విజయవంతం చేయండి.

## మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్
## బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**మహబూబాబాద్ / కేసముద్రం /జూలై 5/ అక్షరం న్యూస్ :-**

ఈ నెల 08వ తేదీన కేసముద్రం మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వర్ రావు, ధనసరి సీతక్క, కొండ సురేఖ, ముఖ్య అతిథులుగా పాల్గొనే భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్. అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ కేసముద్రం మండల మరియు మున్సిపాలిటీ పరిధిలో 300 కోట్ల అభివృద్ధి పనులు శంకుస్థాపనలు అని తెలిపారు. పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ జడ్పిటిసి కదిరే సురేందర్, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, పిసిసి మెంబర్ దశ్రు నాయక్, నినుగుర్తి



మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, మహబూబాబాద్ పట్టణ అధ్యక్షుడు గణపురపు అంజయ్య,మార్కెట్ డైరెక్టర్స్ చిదురాల వసంత రావు, ఎండీ ఆయాబ్ ఖాన్, నాయకులు ఓలం కృష్ణ, ఓలం మురళి, పోలేపాక నాగరాజు, మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్, ఎమ్మార్వో జి వివే,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు,గ్రామ కమిటీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణయ్య పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన..మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 5/ తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం నూతనకల్ గ్రామానికిచెందిన గొల్లమందల కృష్ణయ్య అనారోగ్యంతో శుక్రవారం సాయంత్రం మృతి చెందారు.ఈ విషయాన్ని తెలుసుకున్న సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య శనివారం నూతనకల్ గ్రామంలో గొల్లమందల కృష్ణయ్య భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించినారు, అనంతరం కుటుంబ సభ్యులను కలిసి మాట్లాడి, ఓదార్చారు.ఈ కార్యక్రమంలో నూతనకల్ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, వైరా మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, బలవంతం లోకేశ్వరావు, నారపోగు జమలయ్య, గొల్లమందల శ్రీనివాసరావు, బలవంతం రవీంద్ర , తెల్లపుట్ట కృష్ణయ్య గ్రామ పెద్దలు యువత పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అసిస్టెంట్ కుక్ పోస్టుకు ఆహ్వానం

**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూలై 05 :**

మండలంలోని ఖిలాషాపురం గ్రామ శివారులో గల కస్తూర్బాపాఠశాలలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్టును కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయుటకు దరఖా స్తులు ఆహ్వానిస్తున్నామని కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ హేమలత పేర్కొన్నారు.అసిస్టెంట్ కుక్ పోస్టుకు విద్యార్హత ఏడవ తరగతి ఉత్తీర్ణత, నెలసరి వేతనం 9750 రూపాయలు చెల్లించను న్నట్టు ఆమె తెలిపారు.రఘునాథపల్లి మండలానికి చెందిన అర్హత గల మహిళా అభ్యర్థులు 07-07-2025 సాయంత్రం 4 గంటల లోపు పాఠశాలలో దరఖాస్తు సమర్పించాలని ఆమె అన్నారు.మరిన్ని వివరాల కోసం కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ జీ. హేమలత 9666930586 నెంబర్ కు సంప్రదించలని ఆమె తెలియజేశారు

# శ్రీ పార్వతి సమేత ఉత్తరేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ప్రమాణ స్వీకారం..



కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొన్న..
పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డి

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 5 (అక్షరంన్యూస్)**

నేలకొండపల్లి శ్రీ పార్వతి సమేత ఉత్తరేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ మార్తి చంద్రమౌళి శ్రీ రాజగోపాలస్వామి దేవస్థానం చైర్మన్ మన్నె రవి ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధి చేయాలని అన్నారు ప్రజల సహకారం తీసుకొని గుడి అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దేవాలయాలు అభివృద్ధిలో తీసుకెళుతుందని అన్నారు రాజగోపాలస్వామి ఆలయ భూములవిషయంలో సర్వ తీసుకొని పరిష్కరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి శివయ్య రాము ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ అధికారులు అనిల్ కుమార్ ఈవో శ్రీకాంత్ ప్రమాణ స్వీకారం చేయించారు. కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు నెల్లూరు భద్రయ్య దండా పుల్లయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు





మరియు కాంగ్రెస్ నాయకులు మామిడి వెంకన్న బొడ్డు బొందయ్య రాయపూడి నవీన్ మోరా మల్లయ్య ఆలయ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## బాసర త్రిబుల్ ఐటీ లో కల్వల మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ.

మహబూబాబాద్ / కేసముద్రం / జూలై 5/ అక్షరం న్యూస్ :-కల్వల మోడల్ స్కూల్ ఐదుగురు విద్యారులు మనస్విని, స్వాతి,ధరణి ,సాత్విక్ ,మహేష్ విద్యార్థులు బాసర త్రిబుల్ ఐటీ కి ఎంపికైన సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సజీవరెడ్డి అభినందించారు. ఇక ముందు కూడా విద్యార్థులు మంచి స్థానంలో ఉండాలని మా కల్వల గ్రామ విద్యార్థులకు ఇలాంటి సీటు లభించడం ఉపాధ్యాయుల కృషి ఎంతో కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్




పరిమి నవీన్, రమేష్, వీరబాబు, కృష్ణ, శ్రీదేవి, విజయ కుమారి,శ్వేత, అరుణావతి,మరియు గ్రామస్తులు గండి శ్రీనివాస్, పిచ్చయ్య, అశోక్ రెడ్డి, రవికుమార్ కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

## ఈ నెల 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ.

**మహబూబాబాద్ / కేసముద్రం / జూలై 5/ అక్షరం న్యూస్ :**

-కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని పూలే సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘం, ఏ ఐ సి టి యు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలని, కార్మికులను కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడులను తక్షణమే రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల తొమ్మిదిన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కావటి నరసయ్య గొడిషాల వెంకన్న



తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు నీరుటి జలంధర్, ఏ సి టి యు జిల్లా కార్యదర్శి మద్రిపల్లి మొగిలి, మరియు సోమారపు ఎల్లయ్య, జాటోత్ మంగీలాల్, ధరావత్ శ్రీను, యాకయ్య జాటోతు బిచ్చ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కూతురుకు చేయూత.

**మహబూబాబాద్ / కేసముద్రం / జూలై 5 / అక్షరం న్యూస్ :**



కేసముద్రం మండల కేంద్రంలోని ఎస్ వి వి హై స్కూల్ నందు 1996- 97లో ఎస్ఎస్సి పూర్తి చేసుకున్న మిత్రులందరికీ తమతో పాటు చదివి అనారోగ్యం కారణంగా అకాల మరణం చెందిన గాండ్ల అశోక్ కూతురు శివానికి విద్యాభ్యాసానికి అండగా నిలిచారు. 2018లో గాండ్ల అశోక్ వెంకటగిరి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. అంతకు ముందే అతని భార్య కూడా మృతి చెందడంతో వారి కుమార్తె శివాని చదివించే బాధ్యత పూర్తిగా మిత్రబృందం తీసుకున్నది. గత 6 సంవత్సరాలుగా ఆ అమ్మాయిని నర్సంపేటలోని వాళ్ళ అమ్మమ్మ ఇంటి నుండి ఒక ప్రైవేటు పాఠశాలలో చదివిస్తున్నాము. ఈ విద్యా సంవత్సరం కూడా నర్సంపేట గీతాంజలి డిజి స్కూల్లో చేర్పించి, స్కూల్ ఫీజు, వ్యాన్ ఫీజు,నోట్ బుక్స్, మరియు తదితర వస్తువులకు సుమారు 40వేల రూపాయలు చెల్లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశోక్ మిత్రులు ఓమ సంతోష్,జలగం అనిల్, మరియు వారి గురువు రాగి సోమారసయ్య, చారి పాల్గొన్నారు.

## రాణి రుద్రమదేవి మినీ గూడ్స్ యూనియన్ సమావేశం.

మహబూబాబాద్ /కేసముద్రం / జూలై 5/అక్షరం న్యూస్ :-కేసముద్రం మండలం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రాణి రుద్రమదేవి మినీ గూడ్స్ యూనియన్ సమావేశం అధ్యక్షులు అజ్మీరా రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ఉన్నందున కార్మికులందరూ ఈ సమ్మెలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వము 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని కార్మికులు కొట్లాడి సాధించుకున్నా చట్టాలను పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయడానికి ఇట్టి చట్టాలను మార్చినారని ఆయన అన్నారు నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం జరుగుచున్నదని ఇట్టి విధానమును మార్చుకోవడానికి ఈ సమ్మె అని ఆయన అన్నారు. అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడాన్ని అదేవిధంగా అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం ఏర్పాటు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఈ సమ్మెలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉపాధ్యక్షులు కాసు సాయి యాదవ్, కార్యదర్శి బానోతు యాకూబ్, కోశాధికారి కొడాలి సాగర్, మాజీ అధ్యక్షులు బండి సంతోష్,తో పాటు కంచరాములు, కె నరేష్, శ్రావణ్, గణేష్ ,ఎండి అమీర్, విజయ్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆరెల్లి శంకరయ్య గౌడ్ అంతిమయాత్రలో పాల్గొన్నా ఎమ్మెల్యే విజయ రమణారావు

**ఓదెల/ పెద్దపల్లి జూలై 05(అక్షరం న్యూస్)**

ఎమ్మెల్యే వ్యక్తిగత డ్రైవర్ ఆరెల్లి శివాజీ గౌడ్ తండ్రి శంకరయ్య గౌడ్ శుక్రవారం హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు అనంతరం మృతుడి స్వగ్రామం చానకొండ గ్రామంలో శనివారం అంత్యక్రియల నిర్వహించారు సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం అంతక్రియలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరామనారావు మాట్లాడుతూ స్వామియుడు. మృదుస్వభావి శంకరయ్య మృతి తీరని లోటని ఏ సమస్య ఉన్న తన తోటి సంప్రదించి వెంటనే సమస్య పరిష్కరించే వాడని అలాంటి చురుకైన వ్యక్తి మృతి చెందడం విచారకరమని కుటుంబ సభ్యులకు అండగా ఉంటూ కంటికి రెప్పల చూసుకునే బాధ్యత నాదని తెలియజేశారు అంతక్రియలో ఎమ్మెల్యే తో పాటు కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటి గోపగోని సారయ్య గౌడ్ ఓదెల మండల పార్టీ అధ్యక్షులు మూల సాగర్ రెడ్డి మండల యువజన నాయకుడు సిరి శెట్టి రాహుల్ గౌడ్ తోపాటు సింగిల్ విండో డైరెక్టర్ బోంగోని శ్రీనివాస్ గౌడ్ రెడ్డి రజనీకాంత్ మాజీ మండల వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య మాజీ సర్పంచులు పడాల రాజు అంకం రమేష్ తో పాటు పలువురు వివిధ మండలాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు



# ఆర్థిక వైఫల్యాలకు చికిత్స లేదా ?



బ్యాంకులకు లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారంతా విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. దేశంలోనే ఉన్న మరికొందరు ఎగవేతదారులు రాజకీయాలను అడ్డం పెట్టుకుని దర్జాగా బతికేస్తున్నారు. రాజకీయాల్లో ఉంటూ అవినీతికి పాల్పడుతున్న వారు పదవులు వెలగబెడుతున్నారు. రాష్ట్రాల వనరులను లూటీ చేసిన వారు,దేశ సంపదను లూటీ చేసిన వారు పదవులతో మనలను పాలిస్తున్నారు. రాజకీయ నాయకుల, వ్యాపారుల అవినీతి కారణంగా దేశ వనరులు దెబ్బతింటున్నాయి. ఖజానా ఖాళీ అవుతోంది. వారి జీత భత్యాలు, వారి విలాసాల కారణంగా లక్షల కోట్లు ఏటా వృధా అవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకులను మేపడానికి అవుతున్న లెక్కలు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. అధికారం, దర్పం అనుభవించడానికే చాలామంది రాజకీయాల్లో ఆసక్తి చూపుతున్నారు. కానీ సామాన్యులు, ఓట్లేసిన వారు మాత్రం అడుక్కునే పరిస్థితి కల్పించి వారికి బిచ్చమేస్తున్నారు. కిలోరూపాయి బియ్యం, పెన్షన్ల పందేరాలతో పాలనను చేస్తున్నట్లు భ్రమింప చేస్తున్నారు. అవినీతి, అక్రమాల కట్టడి చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారు. అనేక అక్రమాలు వెలుగుచూస్తున్నా..అరికట్టడంలో విఫలం అవుతున్నారు. అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక అశ్లీలత పెరిగిపోయింది. అశ్లీల వెబ్‌సైట్లను అరికట్టడం లేదు. పాన్,గుట్కా, మందులకు సంబంధించి ప్రకటనలు యదేచ్ఛగా టీవీల్లో వచ్చేస్తున్నాయి. అశ్లీల ప్రకటనలు కూడా యువతను పెడదారి పట్టిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ఇటీవలి కాలం వరకు లోన్ యాప్ వాల్లు చేసిన హింసాకాండ అంతా ఇంతాకాదు. వడ్డీలతో డబ్బులు సంపాదించాలనుకున్న వారు ఇలా ఏర్పాటు చేసి ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న తీరును చూశాం. ఇక దేశంలో విరవివిగా రుణాలు ఇచ్చి, ఉపాధిరంగాలను ప్రోత్సహిస్తే యువత సమస్య తీరేది. నిరుద్యోగు లకు ఉపాధి దక్కేది. భారతీయ బ్యాంకులు సామాన్యులకు రుణాలు ఇవ్వండంలో ఎంత కఠినంగా ఉంటున్నాయో వేరుగా చెప్పనక్కర లేదు. సూటుబూటు వేసుకుని వచ్చే వారికి అప్పనంగా వేలకోట్లు కట్టబెట్టి రుణాలు ఇస్తున్న బ్యాంకులు.. సామాన్యులకు మాత్రం లక్ష ఇవాలంటే సవాలక్ష కొర్రీలు పెడుతున్నాయి. మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారు ఇలాగే బ్యాంకులకు వేలకోట్లు ఎగవేసి విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో వీరిని పట్టుకుని తీసుకుని రావడంలో పూర్తిగా విఫలం అయ్యారు. నిజానికి మన బ్యాంకులు సులభంగా పేద, మధ్య తరగతి ప్రజలకు రుణాలు ఇచ్చినట్లయితే ఉపాధి రంగం బలపడేది. పెట్టుబడుల కోసం విదేశాల చుట్టూ తిరగాల్సిన అవసరం వచ్చేది కాదు. లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారిని ఏమీ చేయలేక బ్యాక్లరు చేతులెత్తేస్తు న్నారు. రాయపాటి సాంబశివరావు లాంటి రాజకీయవేత్తలు వందల కోట్లు ఎగవేసినా కిమ్మనరు. నిజానికి ఏళ్లతరబడి బ్యాంకుల్లో అకౌంట్లు పెట్టి నడుపుతున్న సామాన్యుల అవసరాలను గుర్తించడంలో బ్యాంకులు పూర్తిగా విఫలమయ్యాయని చెప్పాలి. ప్రధాని ప్రవేశ పెట్టిన రుణ పథకాలు కూడా సామాన్యులందరికీ అందడం లేదు. అలాగే ప్రజలు కూడా ఇచ్చిన రుణాలు చెల్లించాలన్న శ్రద్ధ కనబర్చకపోవడం కూడా ప్రధాన కారణంగా చూడాలి. రుణమిస్తే ఎగవేయవచ్చన్న ఆలోచన కూడా ప్రజల్లో బాగా బలపడిపోయింది. అందుకే ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు ప్రజల అవసరాలను గుర్తించి వారిని లోబర్చుకుంటున్నారు. రుణాల పేరుతో వారిని జలగల్లా పీలుస్తున్నారు. ఎటువంటి ష్యూరిటీ లేకుండా... మన గురించి తెలియకుండా.. కనీసం ముఖం చూడకుండా లోన్ ఇస్తామంటే ఎవరు కాదంటారు? అవసరం ఉన్నా లేకున్నా తీసుకుంటారు! కానీ, ఆ తరువాతే అసలు సినిమా మొదలవుతుంది. ఫోన్లలోనే బెదిరింపులు, వేధింపులు వస్తుంటాయి.

అప్పుల యాప్‌ల వలలో చిక్కుకున్నట్లే! అసలుకు ఎన్నో రెట్లు వడ్డీ కట్టిన వారు కొందరయితే... డబ్బులు కట్టలేక... పరువు పోతోందనే ఆవేదనతో ఆత్మహత్మలు చేసుకుంటున్న వారు మరికొందరు! దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల ప్రజలు అప్పుల యాప్‌ల బారిన పడ్డారని.. పెరుగుతన్న బాధితులు సంఖ్యను బట్టి అర్థం చేసుకోవచ్చు. కరోనా కారణంగా చాలామంది ఉద్యోగాలు పోయి..ఉపాధి కూలిపోయి...చేతుల్లో డబ్బులు లేక ఇలాంటి యాప్‌లను ఆశ్రయించరు.చేస్తున్న ఉద్యోగాలు ఊడిపోవడంతో... అప్పు ఇచ్చే వారికోసం చాలామంది ఎదురు చూస్తున్నారు. సరిగ్గా ఇలాంటి వారినే అప్పుల యాప్‌లు వలలో వేసుకుంటున్నాయి. ష్యూరిటీలేదంటూనే... నిబంధనల్లో భాగంగా ఫోన్‌లోని కాంటాక్ట్స్ మొత్తం 'యాక్సెస్' తీసుకుంటాయి. అలా తమ వలలో చిక్కుకున్న వారిని వడ్డీ మీద వడ్డీ లాగుతారు. కట్టలేని పరిస్థితి వస్తే... ఫోన్లు చేసి వేధిస్తారు. బెదిరిస్తారు. అప్పు తీసుకున్న వారి ఫోన్లలోని కాంటాక్ట్స్‌కు మెసేజ్‌లు పంపిస్తారు. జాతీయ బ్యాంకుల అండ లేకపోవడంతో రుణ యాప్ నుంచి అప్పు తీసుకుని... ఎంతోమంది ఊబిలో కూరుకు పోతున్నారు. హైదరాబాద్, బెంగళూరు, ముంబై, చెన్నై లాంటి నగరాలు కేంద్రంగా ఎన్నెన్నో యాప్‌లు పుట్టుకొస్తు న్నాయి. ఈ యాప్‌లు... చైనాకు చెందినవిగా పోలీసులు చెబుతున్నారు. కొందరు దేశంలోని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుని, రుణాలిస్తున్నట్లు సైబర్ పోలీసులు అనుమానిస్తున్నారు. మరి కొందరు ఆర్బీఐ మార్గదర్శకాలను పట్టించుకోకుండా అధిక వడ్డీలు వసూలు చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని అరికట్టడమే గాకుండా బ్యాంకుల రుణ పద్ధతిని ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్చాలి. బ్యాంకులు ప్రజల డబ్బుతో పెద్దలకు దోచిపెట్టడం గాకుండా బతికేందుకు అసవరమైన విధంగా రుణాలు ఇవ్వగలగాలి.

# డెడ్ అయిన పార్టీ డెడ్‌లైన్లు పెట్టడమేంటి?

## కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ సీతక్క



హైదరాబాద్,జూలై5:కేటీఆర్ గుర్తింపు సమస్యతో బాధపడుతున్నాడని, ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లో చర్చిద్దాం రా అంటే...ప్రెస్ క్లబ్ కు రమ్మనడం ఏంటని మంత్రి సీతక్క సెటైర్ వేశారు. మంత్రి సీతక్క ప్రజా భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌కు కేటీ-ఆర్ స్పందించిన తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ కు కేటీ-ఆర్ కు అర్ధం కానట్లు- ఉందని, విదేశాలలో ఉన్న కేటీఆర్ తెలంగాణకు వచ్చినట్లు- చెప్పేందుకే ప్రెస్ మీట్ పెట్టినట్టుగా ఉందన్నారు. ప్రజలు ఎమ్మెల్యేలుగా ఎన్నుకున్నది ప్రెస్‌క్లబ్ లో చర్చించడానికి కాదని, అసెంబ్లీలో చర్చించ మంటే.. ప్రెస్ క్లబ్ కు రావాలని కోరడం ఏంటని ఆమె అన్నారు. 72 గంటల డె÷-లడైన్ అంటూ అర్థం పర్ధం లేని మాటలు మాట్లాడుతున్నాడని, డెడ్ అయిన పార్టీ డెడ్ లైన్ పెట్టడం విడ్డూరంగా ఉందని, నీ సొంత చెల్లే ..నిన్ను నాయకునిగా గుర్తించడం లేదని, ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీ కి రాడా... సమస్యల పై చర్చిందాం రా అంటే భయమెందుకు అని ఆమె ప్రశ్నించారు.

# వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా సిద్ధమే

### సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటా
### ఎవరు రైతులకు మేలు చేశారో...చేయలేదో తేలుస్తాం
### ఈ చ్చకు కేసిఆర్ అవసరం లేదు...నేను చాలు
### మీడియా సమావేశంలో రేవంత్‌కు కెటిఆర్ ప్రతిసవాల్



హైదరాబాద్,జూలై5: వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా రావడానికి సిద్ధమని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటానని, సీఎం రేవంత్‌రెడ్డి చర్చకు రావాలన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతుల బాగుపై కాంగ్రెస్ పార్టీ నేతల మాటలు.. దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎరువులు, విత్తనాల కోసం రైతులు క్యూలైన్లలో చెప్పులు పెట్టడమేనా అని ప్రశ్నించారు. కొత్త రాష్ట్రాన్ని కేంద్రం ఇబ్బందులు పెట్టినా కేసీఆర్ నిలబడ్డారని గుర్తు చేశారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. నీటికి పల్లం ఎలా తెలుసో తెలంగాణ కు నీరు ఎవరు తీసుకు వచ్చారో అందరికి తెలుసు.. తెలంగాణ లో ఏ రైతును, ఎద్దును అడిగినా వ్యవసాయం పండుగ ఎవరు చేశారో చెప్తారు.. సీఎం నిన్న రంకెలు వేశాడు.. ఆయన సభ పెట్టాడంటే బూతులతోనే మాట్లాడతాడు.. మా పార్టీ తరుపున మీ సవాలు స్వీకరిస్తున్నాం.. ఎక్కడ చర్చ పెట్టినా వస్తాం.. మీకు కేసీఆర్ అవసరం లేదు.. మేము చాలు.. 72 గంటలు ఇస్తున్నాం.. మీరు ప్రిపేర్ అయి రండి.. సీఎంకు బేసిన్ లు తెలియదు బెండకాయలు తెలియదు.. సమైక్య రాష్ట్రంలో నీళ్లు ఇవ్వలేదు కాబట్టే తెలంగాణ ఉద్యమం పుట్టింది..సీఎం రేవంత్ రెడ్డి హయాంలో నీళ్లు ఆంధ్రకు, నిధులు ఢిల్లీకి, నియామకాలు ఆయన అనునాయులకు వచ్చాయని అంటూ విమర్శలు గుప్పించారు. ఇందిరమ్మ రాజ్యం గొప్పతనం తెలియాలి అంటే బట్టలు విప్పి కొడతాం అన్నారు.. బనకచర్ల ద్వారా మీ గురువు చంద్రబాబు తీసుకెళ్తుంటే మీ తీరు తెలంగాణ సమాజం చూస్తూనే ఉంది. బురద జల్లి తప్పించుకునే అలవాటు సీఎం కి ఉంది.. 8 వ తారీఖు 11 గంటలకు సోమజిగూడా ప్రెస్ క్లబ్ కు మేము వస్తాము.. మీరు రండి మీడియా ముందే చర్చిద్దాం.. కేసీఆర్ ప్రభుత్వం నాట్లు వచ్చినప్పుడు రైతు బంధు ఇచ్చేది... ఓట్లు వచ్చేముందు రైతు భరోసా ఇస్తుంది కాంగ్రెస్.. ఇప్పటి వరకు రైతులకు ఎకరానికి 19 వేలు ఎగ్గొట్టారు. అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం.. మందికి పుట్టిన బిడ్డలు నా బిడ్డలు అనడానికి సిగ్గు లేదా.. మేము ఇచ్చిన ఉద్యోగాలు మీరు ఇచ్చినట్లు- చెప్పుకుంటున్నారు.. అశోక్ నగర్ లో చర్చకు వస్తావా.. ఈ మూడు రోజులు మీకు టైం ఇస్తున్నాం.. అప్పటివరకు మీరు చెప్పకుంటే.. 8వ తేదీన మేము సోమజిగూడా ప్రెస్‌క్లబ్ లో సిద్ధం గా ఉంటాం.. మీలాగా మందబలంతో కాకుండా 10,15 మందితో వస్తాం.. ఈయన ఇచ్చే డబ్బులతో ఢిల్లీ టకీ టకీ అని మోగుతున్నాయి.. కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పినట్లు- చంద్రబాబు కోవర్ట్ రేవంత్ రెడ్డినే.. ఆ ఎమ్మెల్యే చాలా కరెక్టు గా చెప్పాడు.. అలా చెప్పిన ఎమ్మెల్యేను అభినందిస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు.

## ఎన్‌డిఎకు జాతి ప్రయోజనాలే ముఖ్యం

### ఏదేశంతో అయినా ఒప్పందాల్లో ఇదే ప్రధానం
### కాంగ్రెస్ విమర్శలను తిప్పికొట్టిన కేందరమంత్రి పీయూష్

న్యూఢిల్లీ,జూలై5: ఎన్డీఏ ప్రభుత్వానికి జాతీయ ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యత అని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సుంకాల విషయంలో ప్రధాని ఓ నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం దేశ ప్రజల గురించి పట్టించుకోక పోవడం వల్ల బలహీనంగా మారిన దేశాన్ని బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారన్నని తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీపై గోయల్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఆ పార్టీ నేతలు జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకున్నారని వ్యాఖ్యానించారు. భారత్‌కు ప్రపంచంలోని ఏ దేశంతో అయినా పోటీ- పడగలిగే సామర్థం ఉందని తాము విశ్వాసిస్తున్నామన్నారు. ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటే మాత్రమే ఏ దేశంతో అయినా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి భారత్ సంసిద్ధతను వ్యక్తం చేస్తుందని గోయల్ అన్నారు. అలా కానీ పక్షంలో ఎట్టిపరిస్థితుల్లోనే ప్రపంచ దేశాలతో వాణిజ్య సంబంధాలను ఏర్పరుచుకోమని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్.. మారిషస్, యునైటె-డ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, నార్వే, యూకే వంటి దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని గోయల్ వెల్లడించారు. ప్రస్తుతం ఈయూ దేశాల కూటమి, అమెరికా, ఒమన్, పెరూ, చిలీ సహా ఇతర అభివృద్ధి చెందిన దేశాలతోనూ వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తోందని అన్నారు.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. యూఎస్ పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. గడువు ఆధారంగా కీలకమైన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు దేశం ఎప్పుడూ తొందరపడదని అన్నారు. రెండు వర్గాలకు లాభదాయకంగా ఉంటేనే అంగీకరిస్తుందన్నారు. అమెరికాతో కుదుర్చుకోనున్న ఒప్పందంలో భాగంగా భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి అగ్రరాజ్యాన్ని సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ఎ÷-లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ర్ వాహనాలు), వైన్స్, పెట్రో కెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. అయితే ఈ సడలింపులను ఆమోదిస్తే, మన దేశంలో రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నిత అంశమైనందున, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపులకు భారత్ ససేమిరా అంటోంది. వాణిజ్య చర్చల నిమిత్తం ఇటీవల అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగివచ్చింది. దీంతో అమెరికా-భారత్ మధ్య ఈనెల 9లోగా మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది.

# భర్తలను పొట్టన పెట్టుకుంటున్న భార్యలు

### పరాయి మగాడి మోజులు హత్యలు
### బాచుపపల్లిలో మరో ఘటన వెలుగులోకి

హైదరాబాద్,జూలై5: ఈ మధ్య ప్రియుడి కోసం భార్యలు కట్టుకున్న భర్తలను క్రూరంగా హతమారుస్తున్న ఘటనలు వెలుగు చూస్తేనే ఉన్నాయి. తాజాగా అలాంటి ఓ ఘటన నారాయణపేట జిల్లా పరిధిలో చోటు- చేసుకుంది. ప్రియుడితో మాట్లాడొద్దని చెప్పినందుకు కట్టుకున్న భర్తని దారుణంగా హత్య చేసింది ఓ భార్య. భర్తను హత్య చేసి ఆత్మహత్యగా క్రియేట్ చేసింది. తాగిన మత్తులో ఉన్న భర్త ఛాతిపై కూర్చొని గొంతు నులిమి కిరాతకంగా చంపింది. కర్ణాటక సరిహద్దులోని నారాయణపేట జిల్లా(మండలం) కోటకొండ గ్రామానికి చెందిన అంజిల(32)కు ధన్వాడ మండలం రాంకిష్టయ్య పల్లి గ్రామానికి చెందిన రాధతో పదేళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్‌లోని బాచుపల్లికి వచ్చారు. ఇక్కడే కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇంతలో రాధ ధన్వాడకు చెందిన ఓ యువకుడితో వివాహేతర బంధం పెట్టుకుంది. ఈ విషయం కాస్త అంజిలప్పకు తెలిసింది. దీంతో ఆ యువకుడితో మాట్లాడొద్దని అంజిలప్ప రాధను మందలించాడు. దీంతో భర్తను అడ్డుతొలగించుకోవాలని భార్య ప్లాన్ వేసింది. గత నెల 23న తాగిన మత్తులో ఉన్న భర్త అంజిలప్ప పడుకుని ఉండగా.. గొంతు నులిమి హత్య చేసింది.తన భర్త అకస్మాత్తుగా చనిపోయాడని అందరినీ నమ్మించింది. అంత్యక్రియల కోసం భర్త మృతదేహాన్ని గ్రామానికి తీసుకెళ్లింది. మృతదేహం గొంతుపై ఉన్న గాయాలు గమనించిన కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టంలో గొంతుపై ఒత్తిడి వేయడం వల్ల అంజిలప్ప మరణించినట్లు- తేలింది. దీంతో భార్యను అనుమానించిన పోలీసులు.. తమదైన రీతిలో విచారించారు. భర్తను తానే చంపినట్లు భార్య రాధ ఒప్పుకుంది. తన ప్రియుడితో మాట్లాడ వద్దని మందలించడం వల్లనే చంపానని చెప్పింది. ఆమెను అరెస్ట్ చేసిన బాచుపల్లి పోలీసులు రిమాండ్ కు తరలించారు.

# అమర్‌నాథ్ మార్గంలో ప్రమాదం

### వరుసగా ఢీకొన్న బస్సులు

శ్రీనగర్,జూలై5: అమర్‌నాథ్ యాత్రికులు వెళ్తోన్న బస్సులకు ప్రమాదం జరిగింది. వరుసగా ఒకదానినొకటి ఐదు బస్సులు ఢీకొనడంతో 36 మంది యాత్రికులు గాయపడ్డారు. జమ్మూకశ్మీర్లోని రాంబన్ జిల్లా చందర్‌కోట్ వద్ద పహల్గాం బేస్ క్యాంప్‌నకు వెళ్తుండగా ఈ ఘటన చోటు-చేసుకుంది. క్షతగాత్రులను రాంబన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. యాత్రికులు అల్పాహారం చేయడం కోసం చందర్‌కోట్ వద్ద వాహనాలు నిలిపిఉంచారు. అప్పుడే ఒక బస్సు నియంత్రణ కోల్పోయి, ఆగిఉన్న వాటిని ఢీకొట్టింది. దాంతో వాహనాలు ఒకదానికొకటి ఢీకొనడంతో యాత్రికులు గాయపడ్డారు. ప్రమాదం జరిగి నప్పటికీ బాధితుల్లో ఎక్కువమంది యాత్రను కొనసాగించడానికే మొగ్గు చూపుతున్నారని రాంబన్ పోలీసు ఉన్నతాధికారి కుల్బీర్‌సింగ్ వెల్లడించారు. అయితే కొందరికి గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో వారు ఆగిపోవాల్సి వచ్చిందని చెప్పారు. ఇక దెబ్బతిన్న బస్సులను మార్చడంతో యాత్ర ప్రారంభమైనట్లు- చెప్పారు. జులై 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైంది. కట్టుదిట్టమైన భద్రత మధ్య 5,880 మందికి పైగా భక్తుల తొలి బ్యాచ్ బుధవారం జమ్ము నుంచి బయల్దేరింది. సాధారణంగా యాత్రికులు పహల్గాం మార్గంతో పాటు- బాల్తాల్ మీదుగా ప్రయాణిస్తుంటారు. ఈ రెండు మార్గాలను ఇప్పటికే 'నో ఫ్లయింగ్ జోన్'గా ప్రకటించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఈసారి భద్రతను మరింత పటిష్ఠం చేసినట్లు- జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వెల్లడించారు.

# మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం

### ఒకేవేదికను పంచుకున్న ఠాక్రే సోదరులు
### దాదాపు 20 ఏళ్ల తరవాత ఒక్కటైన వేళ
### ఇక కలిసే సాగుతామని ఇద్దరూ ప్రకటన



ముంబై,జూలై5: మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. థాక్రే సోదరులు ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే మళ్లీ కలిశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పంచుకున్నారు. ఇకపై ఇద్దరం కలిసే ఉంటామని ఈ సందర్భంగా సోదరులు స్పష్టం చేశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే శనివారంనాడు ఒకే వేదకను పంచుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. కుటుంబ సమేతంగా ఈ ఇరువురు నేతలు పాల్గొన్నారు. తమను ఒకచోట చేర్చడం ఎవరికీ సాధ్యం కాలేదని, బాల్ ఠాక్రే సైతం చేయలేకపోయిన పనిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ రాష్ట్రానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం ద్వారా చేశారని రాజ్ ఠాక్రే ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం ఆసక్తిగా మారింది. త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఉపసంహరించు కున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇవాళ ముంబైలో 'వాయిస్ ఆఫ్ మరాఠీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివసేన చీఫ్ ఉద్ధవ్ థాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ థాక్రే ఇద్దరూ కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. 2005లో విడిపోయిన ఈ ఇద్దరు అన్నదమ్ములు 20 ఏళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ కలుసుకోవడం మహా రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. అన్నదమ్ముల కలయికపై ఇరు పార్టీల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వల్లే తాము కలిశామని రాజ్ థాక్రే వ్యాఖ్యానించారు. సీఎం రాష్ట్రానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయమే తమని కలిపిందన్నారు. అనుకోకుండానే ఒకే వేదికపై చేర్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై థాక్రే సోదరులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇకపై తామిద్దరం ఒక్కటిగా ఉంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాగా, అన్నదమ్ములిద్దరూ చివరి సారిగా 2005లో ఒకేవేదికపై కనిపించారు. ఆ తర్వాత శివసేనలో గొడవల కారణంగా రాజ్ థాక్రే పార్టీ వీడారు. 2006 మార్చి 9వ తేదీన సొంతంగా మహారాష్ట్ర నవ నిర్మాణ సేనను స్థాపించారు.కాగా, రాజ్ వ్యాఖ్యలపై దేవేంద్ర ఫడ్నవిస్ తొలిసారి స్పందించారు. ఠాక్రే కజిన్లను కలిపానంటూ తనకు క్రెడిట్ ఇవ్వడంపై ఫడ్నవిస్ థాంక్స్ చెప్పారు.

# ఆధునిక సాంకేతిక పట్ల విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలి

### ...రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు

### డిజిటల్ పాఠశాలగా మంథని జడ్పిహెచ్ఎస్ ను తీర్చిదిద్దాలి

### ఏఐ టూల్స్, స్పోకన్ ఇంగ్లీష్ పై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించాలి

### మంథని పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి ప్రతినిధి జులై 5 అక్షరం న్యూస్**

ఆధునిక సాంకేతికత పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.

శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మంథని జూనియర్ కళాశాల మైదానంలో 35 లక్షల నిధులతో చేపట్టిన సింథటిక్ టెన్నిస్ కోర్టు, 10 లక్షలతో చేపట్టిన చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులకు, 4 కోట్ల 5 లక్షల 50 వేల రూపాయలతో చేపట్టిన రావుల చెరువు బ్యూటిఫికేషన్ పనులకు, 2 కోట్ల 99 లక్షల రూపాయలతో చేపట్టిన అయ్యగారి చెరువు బ్యూటిఫికేషన్ పనులకు, గంగపురి వద్ద 2 కోట్ల 55 లక్షల రూపాయలతో చేపట్టిన 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. మంథని పట్టణంలోని బోయిన్ పేట వద్ద 12 లక్షల రూపాయలతో నిర్మించిన చిల్డ్రన్ పార్క్, పోచమ్మ వాడ పాల కేంద్రం వద్ద ఉష ఇంటర్నేషనల్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మహిళ కుట్టు శిక్షణ కేంద్రాన్ని, సీతారామ సేవా సదన్ సౌజన్యంతో మంత్ర పురి పరిసర గ్రామ ప్రజలకు బ్రహ్మ తీర్థం ముక్తి దామం (గ్యాస్ ఆధారిత జ్వ లన యంత్రం), జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో సీడ్స్ ఎన్.జి.ఓ ద్వారా 58 లక్షలతో నిర్మించిన అధునాతన డిజిటల్ క్లాస్ లు, లైబ్రరీని మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా లిమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,.. విద్యా, వైద్యం రంగాల పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని అన్నారు. పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందని నమ్మకం కలిగిస్తూ బడి బాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. మంథని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో 25 మంది కొత్త విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుంచి వచ్చి చేరడం చాలా సంతోషకరమని అన్నారు.గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేసిందని అన్నారు. నిబంధనల ప్రకారం ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతులకు తన వంతు ప్రయత్నం చేస్తానని మంత్రి తెలిపారు. మెగా డీఎస్సీ నిర్వహించి నూతనంగా 10 వేల పైగా ఉపాధ్యాయ పోస్టులను మనం భర్తీ చేశామని అన్నారు. 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను మొదటి ఏడాదిలోనే భర్తీ చేశామని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు ఎక్కడ ఎటువంటి ఆరోపణలు రాకుండా పారదర్శకంగా పూర్తి చేసామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నూతన సాంకేతికతను నెర్పించాలనే లక్ష్యంతో మంథని బాలికల పాఠశాలలో 58 లక్షలతో డిజిటల్ క్లాస్ రూమ్ లను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగ్గా కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ మన విద్యార్థులకు అందుబాటులో ఉందని అన్నారు. భవిష్యత్తులో వచ్చే సాంకేతికతను అలవాటు చేసుకుంటూ పోటీ ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాలని అన్నారు.మంథని నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో డిజిటల్ క్లాస్ లను ఏర్పాటు చేయాలని, దీని కోసం సిఎస్ఆర్ నిధులు వినియోగిస్తామని అన్నారు. రోబోటిక్స్, డ్రైవర్ లెస్ కార్లు వంటి సాంకేతిక అంశాలు పిల్లలకు నేర్పాలని అన్నారు. మంథని లో ఉన్న ప్రోటో టైపింగ్ ఇన్నోవేషన్ సెంటర్ ను విద్యార్థులు వాడుకోవాలని మంత్రి సూచించారు.

ఏఐ టూల్స్ (కృత్రిమ మేధస్సు) పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని అన్నారు. టీచర్స్ కు కూడా ఏ.ఐ బోధన పై శిక్షణ అందిస్తామని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్ రావాల్సిన అవసరం ఉందని, దీని కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

మంథని పాఠశాలలో టీచర్లకు డిజిటల్ స్టాఫ్ రూమ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. మంథని పట్టణంలో చిన్న సాఫ్ట్ వేర్ కంపెనీ ఏర్పాటు చేశామని, 30 మంది యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. స్థానిక యువతకు, విద్యార్థులకు నైపుణ్యాలు పెంచితే పరిశ్రమలు కూడా ఇక్కడ అధికంగా వస్తాయని అన్నారు. పాఠశాలలో ఉన్న మిగిలిన క్లాస్ రూమ్ లను కూడా డిజిటల్ చేయాలని, లిలిడిజిటల్ పాఠశాలగా మంథని జడ్పిహెచ్ఎస్ ను తీర్చిదిద్దాలనిలి మంత్రి ఆదేశించారు. పిల్లలు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలని, పెరుగుతున్న సాంకేతికతను ఉపయోగించాలని, దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుల్లో రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### -పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్



**పెద్దపల్లి ప్రతినిధి జూలై 5 అక్షరం న్యూస్**

విద్యార్థులు చదువుల్లో రాణించి. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎసీపీ గజ్జి కృష్ణ యాదవ్ అన్నారు.పెద్దపల్లిలో మహాత్మ జ్యోతిభాపూలే పాఠశాల, కళాశాల విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో ఎసీపీ గజ్జి కృష్ణ యాదవ్ పాల్గొని మాట్లాడారు. మనకు ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కొంటూ ముందుకు సాగాలని తల్లి తండ్రి తరువాత ఒక గురువు మాత్రమే మన ఎదుగుదలకు దోహదపడతారని విద్యార్థులకు చదువు ప్రాముఖ్యతను వివరించారు. తాను కూడా గురుకులంలోనే చదివానని గురువులు నేర్పిన చదువుతో ఉద్యోగం సాధించి అంచెలంచెలుగా ఎదిగి మీ ముందు నిల్చున్నానని ఆయన బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు. సినిమాలు వేరు జీవితం వేరని ఇంటర్ నెట్ ప్రపంచంలో మంచి చెడు తెలుసుకొని మంచిని స్వీకరించాలని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసవుతూ యువత పెడదారి పడుతున్నారని సక్రమ మార్గంలో పయనిస్తే జీవితం పూల వనంలా మారుతుందన్నారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు తారసపడినా భయపడకుండా పోలీసులకు తెలియజేయాలని పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా చదువుల్లో బాలికలదే పై చేయి ఉందని ఈ విద్యా సంవత్సరం కూడా బాగా చదవాలన్నారు. తల్లి దండ్రులతో ప్రేమగా ఆప్యాయంగా నడుచుకోవాలని క్రమశిక్షణతో మంచి పేరు తెచ్చుకొని జిల్లా కీర్తిని చాటాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సమాజంలో మత్తుపదార్థాలను నిర్మూలించాలంటూ ప్రతిజ్ఞ చేసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు, జ్యోతిబాపూలే కళాశాలల ఆర్ సీఓ ఎం.అంజలి, ప్రిన్సిపల్ మణిదీప్తి, నశా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులు దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొనాలి... సిఐటియు పిలుపు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ జూలై 9 జాతీయ సమ్మెకు కార్మిక ఉద్యోగ సంఘాలు పిలుపునిచ్చాయి. సమ్మెలో మున్సిపల్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ రామగుండం లో మున్సిపల్ కార్మికులకు సమ్మె కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్మికులు పోరాట సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్మికుల్ని పెట్టుబడిదారీ వర్గం మరింత దోపిడీ చేసే విధంగా, కార్మికులు యూనియన్ పెట్టుకోకుండా సమ్మె చేయకుండా కనీస వేతనం అనకుండా, పని గంటలు పెంచుకునే విధంగా, కార్మికుల్ని కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లను తీసుకు వచ్చింది, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం 26,000 నిర్ణయించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణ నిలిపివేయాలని, కలిసి పెన్షన్ రూ 9000/ లు నిర్ణయించాలని, తదితర డిమాండ్లతో జూలై 9 న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఏం రామాచారి, ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి పాల్గొన్నారు.

## ఆషాడ మాస గోరింటాకు పండగ మహోత్సవం..

### - 33వ డివిజన్ లో ఘనంగా గోరింటాకు వేడుకలులి





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఆషాడ మాసం వచ్చిందంటే చాలు ఏ ఇంట్లో చూసినా గోరింటాకు సందడే కనిపిస్తుంది అమ్మాయిల చేతులు గోరింటాకుతో మెరిసిపోతుంటాయి. గోదావరిఖని లోని 33వ డివిజన్ లో శనివారంమహిళలు ఆనందోత్సాహాల మధ్య గోరింటాకు వేడుకలు జరుపుకున్నార.

ఈ సందర్భంగా సౌజన్య, లత మాట్లాడుతూ పురాణాల్లోనూ గోరింటాకు ప్రత్యేక స్థానం ఉందని, ఏళ్ల నుండి వస్తున్న సాంప్రదాయాలను ఇప్పటికీ పాటిస్తూనే ఉన్నామని ఫాస్ట్ కల్చర్ లో పడిపోకుండా ఓల్డ్ ఇస్ గోల్డ్ అంటూ మహిళలు సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల్లో ఏదో ఒక నిగూడా అర్థం ఉంటుందన్నారు. అందులో ఒకటి గోరింటాకు పండగ. తెలుగు లోగిళ్ళలో పండగ అయినా, పబ్బమైనా, మహిళల చేతులు, కాళ్లు గోరింటాకుతో మెరిసిపోతుంటాయి. ఇక ఆషాడ మాసంలో గోరింటాకును నూరి, చేతులకు పెట్టుకుంటే, శరీరానికి కూడా ఎంతో మంచిదని అన్నారు. గోరింటలో ఎన్నో ఔషధ గుణాలు దాగి ఉన్నాయని పరిశోధనలో కూడా రుజువైంది. గ్రీష్మరుతు ముగిసి వర్ష ఋతువు ప్రారంభమవుతుందని, గ్రీష్మంలో మన శరీరంలో వేడి ఎక్కువగా ఉండి, బయటి వాతావరణం చల్లగా ఉంటుంది, దీంతో బాడీ టెంపరేచర్ తగ్గి,జ్వరాలు, అనారోగ్య సమస్యలు, ఎక్కువగా వస్తూ ఉంటాయి. గోరింటాకు లోని ప్రత్యేక గుణం వల్ల, శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. అందుకే ఆషాడంలో గోరింటాకు అర చేతిలో, పాదాలకు పెట్టుకుంటారు. అందుకే ఈ కాలంలో గోరింటాకు తప్పక పెట్టుకోవాలని తెలియజేశారు.తదనంతరం మహిళలు గోరింటాకు పెట్టుకుని ఒకరినొకరు అభినందించుకున్నారు. సందడి చేసారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో డివిజన్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జులై 5 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

చిరువ్యాపారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సద్వినియోగం చేసుకోవాలని శనివారం వార సంతలో వ్యాపారులకు రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అవగాహన కల్పించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో చేపట్టిన పలు కార్యక్రమాలను ఆయన పర్యవేక్షించారు. పి ఎం స్వనిధి పథకం వీధి వ్యాపారులకు వరమని అన్నారు. సమయానికి వాయిదాలు చెల్లిస్తూ సకాలంలో రుణం తీర్చినట్లయతే తరువాతి రుణం అంతకంటే పెద్దమొత్తంలో మంజూరవుతుందని అన్నారు. మైక్రో ఫైనాన్స్ వడ్డీ ల బారిన పడకుండా ఉండడానికి వీధి వ్యాపారులకు ఎలాంటి హామీ లేకుండానే పి ఎం స్వనిధి రుణం మంజూరవుతుందని అన్నారు. ప్లాస్టిక్ వాడకం నిషేధం, పరిసరాల పరిశుభ్రత, కుక్క కాటు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం తదితర అంశాలపై కూడా వారికి అవగాహన కల్పించారు. అంతకముందు యైటె ఇంక్ లైన్ కాలనీ చేపట్టిన పిచ్చి చెట్లు, తుప్పలు, పొదల తొలగింపు పనులను కూడా ఆయన పర్యవేక్షించారు. ఎచిరువ్యాపారుల సంక్షేమం కోసం ప్రభుత్వ%శీ% ప్రవేశపెట్టిన పథకాలు సద్వినియోగం చేసుకోవాలని శనివారం వార సంతలో వ్యాపారులకు రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అవగాహన కల్పించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో చేపట్టిన పలు కార్యక్రమాలను ఆయన పర్యవేక్షించారు. పి ఎం స్వనిధి పథకం వీధి వ్యాపారులకు వరమని అన్నారు. సమయానికి వాయిదాలు చెల్లిస్తూ సకాలంలో రుణం తీర్చినట్లయతే తరువాతి రుణం అంతకంటే పెద్దమొత్తంలో మంజూరవుతుందని అన్నారు. మైక్రో ఫైనాన్స్ వడ్డీ ల బారిన పడకుండా ఉండడానికి వీధి వ్యాపారులకు ఎలాంటి హామీ లేకుండానే పి ఎం స్వనిధి రుణం మంజూరవుతుందని అన్నారు. ప్లాస్టిక్ వాడకం నిషేధం, పరిసరాల పరిశుభ్రత, కుక్క కారు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం తదితర అంశాలపై కూడా వారికి అవగాహన కల్పించారు. అంతకముందు యైటె ఇంక్ లైన్ కాలనీ చేపట్టిన పిచ్చి చెట్లు, తుప్పలు, పొదల తొలగింపు పనులను కూడా ఆయన పర్యవేక్షించారు. ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్డు లోని వ్యాపారులకు ట్రేడ్ లైసెన్స్ పై అవగాహన కల్పించారు. అన్నపూర్ణ కాలనీ ప్రభుత్వ పాటశాల గోడ లపై చిత్రీకరిస్తున్న సందేశాత్మక చిత్రాలను పరిశీలించారు. హొటళ్లు, రెస్టారెంట్ లలో పరిశుభ్రత తీరును పరిశీలించారు. నిలువ చేసిన అనారోగ్యకర పదార్థాలను గుర్తించి జరిమానా విధించారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ శానిటరి ఇన్స్పెక్టర్ కిరణ్, హెల్త్ అసిస్టెంట్ సంపత్, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, మెప్మా ఆర్ పి లు, స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.ఫ్ సి ఐ క్రాస్ రోడ్డు లోని వ్యాపారులకు ట్రేడ్ లైసెన్స్ పై అవగాహన కల్పించారు. అన్నపూర్ణ కాలనీ ప్రభుత్వ పాటశాల గోడ లపై చిత్రీకరిస్తున్న సందేశాత్మక చిత్రాలను పరిశీలించారు. హొటళ్లు, రెస్టారెంట్ లలో పరిశుభ్రత తీరును పరిశీలించారు. నిలువ చేసిన అనారోగ్యకర పదార్థాలను గుర్తించి జరిమానా విధించారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ శానిటరి ఇన్స్పెక్టర్ కిరణ్, హెల్త్ అసిస్టెంట్ సంపత్, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, మెప్మా ఆర్ పి లు, స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.



## 30 రోజులలో ఇళ్లు ఖాళీ చేయాలి

### ..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత సంతానం పై ఉంటుంది**

**వయోవృద్ధుల సంరక్షణ చట్టం పరిధిలోని దరఖాస్తు పై తీర్పు వెలువరించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై -05 అక్షరం న్యూస్**

వయో వృద్ధుల సంరక్షణ చట్టం పరిధిలోని ఒక కేసు విచారించిన లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి 30 రోజులలో కొడుకు ఇళ్ళు ఖాళీ చేయాలని తీర్పును వెల్లడించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వయో వృద్ధులు సంరక్షణ చట్టం పరిధిలోని కేసు విచారించారు.రామగుండం మండలములోని ఎఫ్.సి.ఐ ప్రాంతానికి చెందిన ఒక వృద్ధురాలు తన కుమారుడు తన సంక్షేమం, పోషణ చూసుకోవడం లేదని తనని మానసికంగా వేదిస్తూ భయ బ్రాంతులకు గురిచే స్తున్నాడని, అంతే కాకుండా శ్రీయుత రెవెన్యూ డివిజినల్ అధికారి, పెద్దపల్లి తన కుమారుడిని ఇంటి నుండి ఖాళీ చేయుటకు ఇచ్చినటువంటి ఉత్తర్వులు అమలు జరుగలేదని తెలుపుతూ తన భర్త నిర్మించిన ఇంటి నందు తన మిగిలిన శేష జీవితాన్ని అందులో ప్రశాంతంగా గడపాలని తన కుమారుడిని ఇంటి నుండి ఖాళీ చేపించి తనకు న్యాయం చేయమని కోరుతూ శ్రీయుత జిల్లా కలెక్టర్, పెద్దపల్లి గారికి తల్లిదండ్రులు,వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణ చట్టం, 2007 క్రింద దరఖాస్తు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి దరఖాస్తును పరిశీలించి తల్లిదండ్రులు,వయో వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం, 2007 క్రింద అప్పీలు గా నమోదు చేసి ఇరు వర్గాలకు నోటీసులు జారీ చేసి విచారణ జరుపగా అర్జీదారు కుమారుడు అర్జీదారు యొక్క పోషణ, సంక్షేమం సరిగా చూసుకోవడం లేదని అందువల్ల అర్జీదారు మానసికంగా వేదనకు గురిఅవుతున్నాడని తెలిసింది. ఈ విషయములో అర్జీదారు యొక్క కుమారుడికి ఇంటి నుండి ఎందుకు ఖాళీ చేయకూడదో తెలుపుటకు నోటీసులు జారీ చేయగా అర్జీదారు కుమారుడు అట్టి ఇల్లు వారసత్వ సంపద అని అందులో తనకు వాటా కలదని తెలిపినారు. ఈ అంశంలో పూర్తి విచారణ జరిపి తల్లిదండ్రులు, వయో వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం, 2007 లోని సెక్షన్ (23), 21(3)(%ఎ%) నియమం క్రమం అర్జీదారు యొక్క భద్రత, శ్రేయస్సు గౌరవాన్ని పరిగణనలోకి తీసుకొని అర్జీదారు యొక్క కుమారుడిని (30) రోజులలో ఇంటిని ఖాళీ చేస్తూ ఇకపై అర్జీదారునకు ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ ఇట్టి ఆదేశాలను ఉల్లంఘించినచో చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు. ఇట్టి ఆదేశాల అమలు జరిగేలా చూడాలని జిల్లా సంక్షేమ అధికారి,పెద్దపల్లి, సంబందిత పోలీసు అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడమైనది.జన్మనిచ్చిన తల్లితండ్రుల బాగోగులను చూసుకోవాల్సిన భాద్యత వారి సంతానం పై ఉంటుందని, వారిని నిర్లక్ష్యం చేసిన వారిపై చట్ట రిత్యా చర్యలు గైకోనబడునని కలెక్టర్ తెలిపారు.

## మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్.



**పెద్దపల్లి రూరల్ జులై 5 అక్షరం న్యూస్**

మదర్ థెరిస్సాఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్ మరియు ఎంబీఏ విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ప్రముఖ కంపెనీలు అయినటువంటి ఫాక్స్ కాన్, రైటర్, తేజస్ నెట్వర్క్, ముత్తూట్ ఫైనాన్స్, టాటా టెలి సర్వీస్, టీం లీస్, జెన్ టెక్నాలజీస్, ప్రీమియర్ ఎనర్జీ వారు కళాశాలను సందర్శించి క్యాంపస్ సెలెక్షన్స్ ను నిర్వహించారు.ఇందులో బాగంగా 200 మంది గాను 118 విద్యార్థులు ఏంపిక కావడం జరిగింది. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ గారు మాట్లాడుతూ తమ కళాశాలలోని విద్యార్థులను ఎంపిక చేయుట నిమిత్తం వచ్చినటువంటి కంపెనీలకి ప్రత్యేక కృతజ్ఞత తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ ఏ. నవత గారు మాట్లాడుతూ తమ కళాశాలలో వంద శాంతం ప్లేస్మెంట్స్ లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ గారు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల యొక్క నైపుణ్యం పెంపొందించడంలో పాటు క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లు నిర్వహించి అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలలో ముందున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచి ని సన్మానించిన తెలంగాణ ఉద్యమకారులు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 05 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం లోని కలవచర్ల గ్రామానికి 33 సంవత్సరాలు సుదీర్ఘ గ్రామ సర్పంచ్ గా సేవలందించి 88 సంవత్సరంలో కూడా తెలంగాణ ఉద్యమకారుల ఒక్కరోజు రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలపడానికి వచ్చిన మాజీ సర్పంచ్ బొల్లవరం భాస్కర్ రావుని రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని అమరవీరుల స్థూపం వద్దా శనివారం తెలంగాణ మలిదశ యుద్ధమకారులు కాలువతో సత్కరించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అనంతరం పత్రిక విలేకరులు బొల్లవరం విజయ్, బొల్లవరం వాసు, పొన్నం శ్రీనివాస్, చింతం కిరణ్ కుమార్, జిట్టివేనా సతీష్, గాజుల రఘుపతి, నాయకులు ఆసం తిరుపతి, కదర కళాధర్ రెడ్డి, పెద్దపల్లిఎంపీ అభ్యర్థి భాగ్యలక్ష్మి, గాండ్ల మోహన్, వేగోళపు మల్లయ్య, బిజెపి శ్రీనివాస్ తదితరులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్, మహిళవిభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్, సిలివేరి సుధాకర్, గోగుల రాజిరెడ్డి,పల్లె రాజన్న, చందుపట్ల ప్రతాపరెడ్డి, శ్రీనివాస చారి, నాగుల కృష్ణ, బొంకూరి పోషం, దూట మల్లేష్, కొలిపాక రాజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి

### ఆల్ఫోర్స్‌లో విద్యార్థులకు హౌస్ ఎలక్షన్స్.

### ఆల్ఫోర్స్ అధినేత వి. నరేందర్ రెడ్డ

సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) జులై 5, అక్షరం న్యూస్.
పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించేందుకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందుంటాయని అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ధ్రువ, లక్ష్య, సరస్ ,తేజస్ గ్రూపులకు హౌస్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యార్థులకు అన్ని రంగాల్లో తర్ఫీదు ఇచ్చేందుకు నిష్ణాతులైన అధ్యాపకులచే విద్యాబోధన చేస్తున్నామని,అందులో భాగంగానే వివిధ అంశాలపై పోటీలు నిర్వహించేందుకు పాఠశాలలో నాలుగు గ్రూపులను ఏర్పాటు చేసి, ప్రతి ఏటా ఎన్నికలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల తతంగాన్ని తలపించే విధంగా విద్యార్థుల ను ఓటింగ్ ద్వారా కెప్టెన్, వైస్ కెప్టెన్లను ఎన్నుకోవడంతో గ్రూపుల మధ్య పోటీ తత్వం ఏర్పడుతున్నారు. పోటీల్లో నిలబడ్డ విద్యార్థులు తమకు ఓటు వేయాలని అభ్యర్థులు నిర్వహించిన ప్రచారం ఎన్నికల వాతావరణాన్ని తలపించాయి . ఈ ఎన్నికలలో విద్యార్థులు తమ యొక్క ఓటు హక్కును విధిగా ఉపయోగించుకున్నారు చిన్నతనంలోనే ఓటు హక్కును వినియోగించుకోవడంతో చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు.దీంతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అలవాడతాయని భవిష్యత్తులో మంచి రాజకీయ నాయకులు ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు, ప్రిన్సిపల్, ఆధ్యాపబృందం తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్.



**పెద్దపల్లి రూరల్ జులై 5 అక్షరం న్యూస్**
100 రోజుల ప్రణాళిక లో భాగంగా వార్డులతో పాటు మెయిన్ రోడ్ లలో పారిశుధ్య పనులను శనివారం ఉదయం మున్సిపల్ కమిషనర్ రమేష్ పరిశీలించారు. ఇంటి పరిసర ప్రాంతాలలో అందరూ పరిశుభ్రత పాటించాలని,డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్లలోని చెత్తను తడి పొడి చెత్తగా రెండు డబ్బాలో వేరుచేసి, వార్డులోకి వచ్చే స్వచ్ఛ ఆటో లకు ఇవ్వాలని కోరారు. తడి పొడి చెత్త పై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టి వార్డు ప్రజలకు వివరించారు.ఇళ్లలోని ప్రజలు చెత్తను రోడ్లపై గాని ఖాళీ ప్రదేశాల్లో గాని వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని రోడ్లపై చెత్త వేసే వారికి జరిమానా విధించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాటు శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు వార్డు ఆఫీసర్ వినాయక్ ఆర్.పీ లు సిబ్బంది శ్రావణ్ కుమార్, రాజ్ కుమార్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రింగ్ కార్మికుడి మృతి -కుటుంబానికి సాయం చేయాలని సెంట్రింగ్ అసోసియేషన్ విజ్ఞప్తి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం పరిధిలోని సెంట్రింగ్ రంగంలో హెల్పర్ గ పనిచేస్తున్న శ్రీరాముల రవి అనే యువ కార్మికుడు ఇటీవల దురదృష్టవశాత్తు మృతి చెందారు. ఎన్ టి పి సి జంగాలపల్లి కి చెందిన మృతుడు రవికి వృద్ధ తల్లిదండ్రులు, భార్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. కుటుంబాన్ని పోషించే ఏ ఒక్కరైనా లేకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ఎన్ టి పి సి ఏరియా కాంక్రీట్ లిఫ్టు అసోసియేషన్ సెంట్రింగ్ అసోసియేషన్ నాయకులు చల్లూరి మల్లయ్య కార్మికులను కోరారు. సంబంధిత సంస్థలు, అధికారులు, మరియు రాజకీయ నాయకులకు విజ్ఞప్తి చేసింది. ఇందులో శ్రీరాముల రవి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, ప్రభుత్వ పథకాల ద్వారా తగిన నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు. ఇప్పటికే సెంట్రింగ్ మేస్త్రీలు, ఇతర నిర్మాణ కార్మికులు తక్కువ వేతనాలతో అనేక రిస్కుల మధ్య పనిచేస్తున్నారు. ఇలాంటి అనర్థాలు సంభవించినప్పుడు వారిని ఆదుకోవడమే మానవతా ధర్మమని పేర్కొన్నారు.ఈ ఘటనపై సంబంధిత విభాగాలు స్పందించి మృతుడి కుటుంబానికి తగిన సహాయాన్ని అందించాలని కార్మిక సంఘాలు, మిత్రులూ కోరుతున్నారు. కార్మికులు తమ డబ్బులు అందజేయాలని అందిన మొత్తాన్ని వారి కుటుంబానికి అందరి సమక్షంలో అందజేస్తానని మల్లయ్య తెలిపారు.

# ఆధునిక సాంకేతిక పట్ల విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలి..

### రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు

### డిజిటల్ పాఠశాలగా మంథని జడ్పిహెచ్ఎస్ ను తీర్చిదిద్దాలి

### ఏఐ టూల్స్, స్పోకన్ ఇంగ్లీష్ పై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించాలి

### మంథని పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 05 అక్షరం న్యూస్:**
ఆధునిక సాంకేతికత పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మంథని జూనియర్ కళాశాల మైదానంలో 35 లక్షల నిధులతో చేపట్టిన సింథటిక్ టెన్నిస్ కోర్టు, 10 లక్షలతో చేపట్టిన చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులకు, 4 కోట్ల 5 లక్షల 50 వేల రూపాయలతో చేపట్టిన రావుల చెరువు బ్యూటిఫికేషన్ పనులకు , 2 కోట్ల 99 లక్షల రూపాయలతో చేపట్టిన



అయ్యగారి చెరువు బ్యూటిఫికేషన్ పనులకు , గంగపురి వద్ద 2 కోట్ల 55 లక్షల రూపాయలతో చేపట్టిన 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు.మంథని పట్టణంలోని బోయిన్ పేట వద్ద 12 లక్షల రూపాయలతో నిర్మించిన చిల్డ్రన్ పార్క్, పోచమ్మ వాడ పాల కేంద్రం వద్ద ఉష ఇంటర్నేషనల్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మహిళ కుట్టు శిక్షణ కేంద్రాన్ని , సీతారామ సేవా సదన్ సౌజన్యంతో మంత్ర పురి పరిసర గ్రామ ప్రజలకు బ్రహ్మ తీర్థం ముక్తి దామం (గ్యాస్ ఆధారిత జ్వ లన యంత్రం) , జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో సీడ్స్ ఎన్.జి.ఓ ద్వారా 58 లక్షలతో నిర్మించిన అధునాతన డిజిటల్ క్లాస్ లు, లైబ్రరీని మంత్రి ప్రారంభించారు.

**ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,** విద్యా , వైద్యం రంగాల పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని అన్నారు. పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందని నమ్మకం కలిగిస్తూ బడి బాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. మంథని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో 25 మంది కొత్త విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుంచి వచ్చి చేరడం చాలా సంతోషకరమని అన్నారు.గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేసిందని అన్నారు. నిబంధనల ప్రకారం ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతులకు తన వంతు ప్రయత్నం చేస్తానని మంత్రి తెలిపారు. మెగా డీఎస్సీ నిర్వహించి నూతనంగా 10 వేల పైగా ఉపాధ్యాయ పోస్టులను మనం భర్తి చేశామని అన్నారు. 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను మొదటి ఏడాదిలోనే భర్తీ చేశామని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు ఎక్కడ ఎటువంటి ఆరోపణలు రాకుండా పారదర్శకంగా పూర్తి చేసామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నూతన సాంకేతికతను నేర్పించాలనే లక్ష్యంతో మంథని బాలికల పాఠశాలలో 58 లక్షలతో డిజిటల్ క్లాస్ రూమ్ లను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగ్గా కంప్యూటర్ ల్యాబ్ , లైబ్రరీ మన విద్యార్థులకు అందుబాటులో ఉందని అన్నారు. భవిష్యత్తులో వచ్చే సాంకేతికతను అలవాటు చేసుకుంటూ పోటీ ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాలని అన్నారు.మంథని నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో డిజిటల్ క్లాస్ లను ఏర్పాటు చేయాలని, దీని కోసం సిఎస్ఆర్ నిధులు వినియోగిస్తామని అన్నారు. రోబోటిక్స్, డ్రైవర్ లెస్ కార్లు వంటి సాంకేతిక అంశాలు పిల్లలకు నేర్పాలని అన్నారు. మంథని లో ఉన్న ప్రోటో టైపింగ్ ఇన్నోవేషన్ సెంటర్ ను విద్యార్థులు వాడుకోవాలని మంత్రి సూచించారు. ఏఐ టూల్స్ (కృత్రిమ మేధస్సు) పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని అన్నారు. టీచర్స్ కు కూడా ఏ.ఐ బోధన పై శిక్షణ అందిస్తామని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్ రావాల్సిన అవసరం ఉందని, దీని కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.
మంథని పాఠశాలలో టీచర్లకు డిజిటల్ స్టాఫ్ రూమ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. మంథని పట్టణంలో చిన్న సాఫ్ట్ వేర్ కంపెనీ ఏర్పాటు చేశామని, 30 మంది యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. స్థానిక యువతకు , విద్యార్థులకు నైపుణ్యాలు పెంచితే పరిశ్రమలు కూడా ఇక్కడ అధికంగా వస్తాయని అన్నారు. పాఠశాలలో ఉన్న మిగిలిన క్లాస్ రూమ్ లను కూడా డిజిటల్ చేయాలని, డిజిటల్ పాఠశాలగా మంథని జడ్పిహెచ్ఎస్ ను తీర్చిదిద్దాలని మంత్రి ఆదేశించారు. పిల్లలు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలని, పెరుగుతున్న సాంకేతికతను ఉపయోగించాలని, దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టులకు పరిహారం వెంటనే ఇవ్వాలి

### తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్

**పెద్దపల్లి టౌన్ జూలై 05 అక్షరం న్యూస్**
రాష్ట్రంలో విధి నిర్వహణలో భాగంగా రోడ్డు ప్రమాదాలలో గాయపడిన, అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం ఆర్థికంగా నష్టపోయిన జర్నలిస్టులకు తెలంగాణ మీడియా అకాడమీ తరుపున ఇవ్వాల్సిన నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ డిమాండ్ చేశారు శుక్రవారం తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్ వెంకటేశ్వరరావు ను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఏడాదికాలంగా అనేక మంది జర్నలిస్టులు రోడ్డు ప్రమాదాలు జరిగి, అదేవిధంగా అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలలో చికిత్స పొంది డబ్బులు ఖర్చు చేసుకొని ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని అన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మీడియా అకాడమీ తరపున నిధులు మంజూరు చేస్తుందని, కానీ మీడియా అకాడమీ కమిటీ సమావేశాలు లబ్ధిదారులను గుర్తించే విషయంలో జాప్యం చేస్తుందని అన్నారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి అదే విధంగా అనారోగ్య బారినపడిన అనేకమంది జర్నలిస్టులు నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో కమిటీ సమావేశాలు నిర్వహించి పరిహారం కోసం దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులను గుర్తించి నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావును కోరారు కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్



అసోసియేషన్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్ పెద్దపల్లి జిల్లా నాయకులు బందెల శ్రీనివాస్ శివ పాల్గొన్నారు

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి సింగరేణి జేఏసీ నాయకులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 05 అక్షరం న్యూస్:**
సార్వత్రిక సమ్మె విజయవంతానికి కాంట్రాక్ట్ కార్మికులు సహకరించాలి – సింగరేణి యూనియన్స్ జేఏసీ కోరారు.
శనివారం ఆర్జీ –3 ఏరియా ఓసిపి టు లోనీ సి ఫైవ్ కంపెనీలో సింగరేణి యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో జులై 9 వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయుటలో భాగంగా కాంట్రాక్ట్ కార్మికులతో మీటింగ్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జేఏసీ కన్వీనర్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవి రావు, టీబీజీకేఎస్ ఆర్ జి త్రీ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి సాంబయ్య, సిఐటియు కుమార్ లు హాజరు కావడం జరిగింది . అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు రద్దు కోసం చేస్తున్న పోరాటంలో కాంట్రాక్ట్ కార్మికులు కూడా కలిసి రావాలని సమ్మె డిమాండ్ లలో కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము కనీస వేతనం 26000 ఉంటూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనీ ఉందనే విషయాన్ని గమనించి, పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. సింగరేణి కార్మిక యూనియన్ జేఏసీ తరుపున కేంద్ర ప్రభుత్వాన్ని కార్మికులకు అన్యాయం చేసే లేబర్ కోడ్ లని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఇలా మరెన్నో కార్మికుల హక్కులు కాల రాస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జులై 9 వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిఎం కమిటీ మెంబర్ సత్రం సమ్మయ్య, పిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్, బుద్దే సదానందం, కోలా అనిల్, అడ్డూరి రాజయ్య మరియు జేఏసీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) జూలై 5, అక్షరం న్యూస్.**
జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో పట్టణ కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు 14 సంవత్సరాల బాలుర విభాగంలో ఎం.సంప్రీత్ 60 మీటర్లలో గోల్డ్ మెడల్, లాంగ్ జంప్ గోల్డ్ మెడల్,జి హర్షవర్ధన్ 60 మీటర్లలో గోల్డ్ మెడల్, లాంగ్ జంప్ గోల్డ్ మెడల్, 600 మీటర్లలో గోల్డ్ మెడల్, ఎస్ గగన్ 60 మీటర్లలో సిల్వర్ మెడల్,లాంగ్ జంప్ సిల్వర్ మెడల్ సాధించారు. 14 సంవత్సరాల బాలికల విభాగంలో శ్రీనిధి 60 మీటర్లలో సిల్వర్ మెడల్,600 మీటర్ బ్రాంచ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి ఎంపికైన క్రీడాకారులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 6వ తేదీన హనుమకొండ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ, సతీష్, మమత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమం



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), జూలై 5, అక్షరం న్యూస్.**

వివేకానంద యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణం లోని శ్రీవాణి జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాల లో ముందస్తుగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీ తో పాటు ఉపన్యాస పోటీలు నిర్వహించి ప్రథమ,ద్వితీయ బహుమతులు విజేతలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బలసాని బాలసాని శ్రీనివాస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ కళాశాల అధ్యాపకులు శ్రావణ్, గణేష్, నెహ్రూ యువ కేంద్ర వాలంటరీ రేషవేణి మహేష్, యూత్ సభ్యులు నితిన్ రాకేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బి ఎల్ ఓ లు తమ విధులను సక్రమంగా నిర్వహించాలి

**-మంథని ఆర్డిఓ సురేష్**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 05 అక్షరం న్యూస్:**

బి ఎల్ ఓ లు తమకు అప్పగించిన పనులను సక్రమంగా నిర్వర్తించాలని మంథని ఆర్డిఓ సురేష్ అన్నారు. శనివారం రామగిరి మండలంలోని రత్నపూర్ గ్రామంలో గల రైతు వేదికలో తహసిల్దార్ పి. సుమన్ ఆధ్వర్యంలో బి ఎల్ వో లకు ఒకరోజు శిక్షణను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సురేష్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా బిఎల్వోలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు నమోదు చేయాలని అలాగే ఎవరైనా ఊరు విడిచి వెళ్ళిపోతే వారి పేరును తొలగించాలని పేర్కొన్నారు. ఎవరైనా మరణించిన వారు ఉంటే వారి పేర్లను సైతం తొలగించాలని స్పష్టం చేశారు. ప్రతి బూత్ లెవెల్ అధికారి ఇంటింటికి తిరుగుతూ సర్వే నిర్వహించి వారి వివరాలను సేకరించాలని ఎవరైనా నమోదు గాని వ్యక్తులు ఉంటే వారి పేర్లను ఓటర్ లిస్టులో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

# తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మల్లారం లో ఉచిత షుగర్ (డయాబెటిస్)పరీక్షలు.



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 5 తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ లయన్స్ క్లబ్ ఎలెక్ట్ అధ్యక్షులు ఆధ్వర్యంలో శుక్రవారం మల్లారం గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి ఎదురుగా ఉచిత షుగర్, బిపి, పల్స్, వెయిట్ (బరువు) నిర్ధారణ పరీక్షలు చెయ్యటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలెక్ట్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు, జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు, డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి ముగ్గురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు లయన్స్ క్లబ్ ద్వారా నిర్ధారణ పరీక్షలు ఆరు నెలలకు ఒకసారి చేయించుకుని శరీరంలో తేడా ఏమైనా ఉంటే గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి చెక్ చేయించుకుని మందులు వాడవలసినదగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సెక్రటరీ కటికి వెంకటేశ్వరరావు, సభ్యులు తోట మురళి, పసుపులేటి నరసింహారావు, మల్లారం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీభవన్‌లో టిపిసిసి విస్తృత

**స్థాయి కార్యవర్గ సమావేశం లో పాల్గొన్న... టిజీ ఐడిసీ ఛైర్మెన్ మువ్వా విజయబాబు**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 5( అక్షరంన్యూస్)**

హైదరాబాద్: శుక్రవారం గాంధీభవన్ లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరుగుతున్న టిపిసిసి విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం లో వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ముక్య మైన కాంగ్రెస్ నేతలతో కలసి పాల్గొన్న టిజీ ఐడిసీ ఛైర్మెన్ మువ్వా విజయబాబు .. ఈ సమావేశం లో ఖర్గే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అనుసరించవల్సిన విధి విధానాల గురించి చర్చించి, దిశా నిర్ధేశం చేయడం జరిగింది అని తెలిపారు.

## తల్లాడ మండల కేంద్రంలో కార్మికులతో కలిసి

# సమ్మె నోటీసులు

**సిఐటియు తల్లాడ మండల కమిటీ ఎండిఓ సురేష్ బాబుకు, గ్రామపంచాయతీ ఈవో కృష్ణారావుకు సమ్మె నోటీసులు అందజేసిన...**

**సిఐటియు తల్లాడ మండల కమిటీ గ్రామపంచాయతీ సిబ్బంది..**



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 5/ తల్లాడ (అక్షరంన్యూస్)**

కేంద్ర,రాష్ట్ర కార్మిక సంఘాల స్వతంత్ర ఫెడరేషన్, అసోసియేషన్ల జాయింట్ ప్లాట్ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ పిలుపుమేరకు 2025 జూలై 9న దేశవ్యాప్త సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొనుటకు గాను సమ్మె నోటు ఇవ్వడం జరిగింది. శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాల లోని 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి అమలుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుంది ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటుకు కష్టతరమవుతుంది కార్మిక సమిష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుంది ఉద్యోగ భద్రత ఉపాధి కోల్పోతారు కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుంది అని కార్మిక సంఘాలు భావించాయి ఈ సమ్మెను దేశంలోనే పరిశుద్ధాన్నింటినీ సమీక్షించిన కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్ లో 2025మే 20 న జరగవలసి ఉంది కానీ పహల్గంలో జరిగిన ఉగ్ర దాడిలో 26 మంది మరణించడం బాధాకరం కేంద్ర ప్రభుత్వం మే 7న ఈ ఆపరేషన్ సింధూరం నిర్వహించింది పాకిస్తాన్ ఉగ్రవాద సమారాలను ధ్వంసం చేసింది ఈ నేపథ్యంలో దేశ పరిస్థితిలో దృష్టిలో ఉంచుకొని మే 20న జరగాల్సిన సమ్మెను 2025 జులై 9 కి మార్పు చేసింది ఈ సమయొక్క ముఖ్య ఉద్దేశం చట్ట వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలి స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలి కనీస వేతనం కార్మికులకు 26వేల రూపాయలుగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 జూలై 9న జరిగే సమ్మెలో రాష్ట్రంలోని గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొంటారని తెలియజేస్తున్నాము పారిశ్రామిక వివాదాల చట్టం 1947లోనే సెక్షన్ 22 సబ్ సెక్షన్ 1 అనుసరించి సమ్మె నోటిస్ ను అందించడం జరుగుతుంది

ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులతోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది, సంఘసాని హరి, బానోత్ శంకర్, భానోత్ నరేష్, కంటే వెంకటేశ్వర్లు, గుండ్ల రామకృష్ణ, పగిడిపల్లి రామకృష్ణ, ప్రసన్న కుమార్, వెంకటేశ్వర్లు ( రోబో), మహంకాళి కృష్ణ, మహంకాళి ధనమ్మ, సునీత, సుజాత,జ్యోతి,శిరీష తదితరులు అందరూ కలిసి గ్రామ పంచాయతీ ఈవో కృష్ణారావుకు, ఎండిఓ సురేష్ బాబు కు సమ్మె నోటీసులు అందించడం జరిగిందని తెలిపారు.

# రోడ్డు మీద రైతుల పంట పొలాలకు రహదారి సౌకర్యం కల్పించాలి ..

**రైతు సంఘం ఆధ్వర్యంలో గండగలపాడు వద్ద రైతులు నిరసన..**

**హైవే నిర్మాణం కోసం భూములు బలవంతం గా తీసుకుని ప్రభుత్వం...**

**రైతుల పంటపొలాలు కు దారి, కాలువలు సౌకర్యం బంద్ చేస్తే ప్రతిఘటన తప్పదు ..**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 5/ వైరా (అక్షరంన్యూస్)**

వైరా:- కోటి రూపాయలు విలువైన సాగు భూములు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం బలవంతం గా తీసుకున్న ప్రభుత్వం , రైతులు పంట పొలాల కు దారులు లేకుండా ,పంట కాలువలు లేకుండా అడ్డ గోడలు నిర్మాణం చేపట్టడం తగదు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శనివారం గండగలపాడు రైతులు గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి ప్రక్కన నుంచి తమ పంట పొలాల్లో కి రహదారి సౌకర్యం కల్పించాలి అని డిమాండ్ చేస్తూ హైవే వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ నేషనల్ హైవే అధారిటీ భూ సేకరణ సందర్భంగా రైతులు సౌకర్యాలకు అట్టకం లేకుండా అండర్ పాస్ లు, కాలువలు పై బ్రిడ్జి లు, డొంక రోడ్డు, పంట కాలువలు ధ్వంసం చేయకుండా అని జాగ్రత్తలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు అని గుర్తు చేశారు, రైతులు నుంచి ఒకొక్క ఎకరం కోట్ల రూపాయలు విలువ చేసే సాగు భూములు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం బలవంతం గా తీసుకున్న ప్రభుత్వం రైతులు పంట పొలాల్లో కి సర్వీస్ రోడ్డు లేకుండా చేయడం వల్ల వందల ఎకరాల సాగు భూములు పడవు ఉండే అవకాశం ఉంటుంది అన్నారు, గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంతో రెండు వైపులా రైతుల భూములు విభజన జరిగిందని ఒకవైపు దారి పూర్తిగా మూసుకో పోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని అందుకే సర్వీస్ రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు, రైతులు సౌకర్యాలకు అట్టకం లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, గ్రామ అధ్యక్షులు పుచ్చకాయల రామయ్య కార్యదర్శి కామినేని రవి, బాధిత రైతులు చిత్తూరు మురళి, బొల్లెపోగు శ్రీను,ఇమ్మడి వీరభద్రం, మచ్చా సత్యం, మచ్చా మణి, హరి వెంకటేశ్వరరావు, కొంగర సుధాకర్,గుంటుపల్లి మాధవరావు గుంటుపల్లి అప్పారావు, గోరంట్ల వెంకటేశ్వరావు, పల్లె బోయిన కృష్ణ బెజవాడ సంగయ్య, ఉపేందర్ ,నరేష్, వడ్లమూడి మధు, మాడపాటి రాజేష్ రైతులు పాల్గొన్నారు.





# ఖమ్మంలో నిమ్స్ తరహాలో ప్రభుత్వ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి ..

**ప్రముఖ వైద్యులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, నున్నా నాగేశ్వరరావు**

**డాక్టర్ డే సందర్భంగా పలువురు డాక్టర్లకు మెమెంటో అందజేత...**

**తిరిగి నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు ఆగస్టు 2న...**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 5 (అక్షరంన్యూస్)**

మూడు రాష్ట్రాల నుంచి ఆరోగ్య చికిత్సలు కోసం వేలాదిమంది పేదలు ఖమ్మం వస్తుంటారని, వారికి మెరుగైన వైద్యం కోసం నగరంలో హైదరాబాద్ నిమ్స్ తరహాలో నూతన హాస్పిటల్ నిర్మించాలని ఖమ్మం ప్రముఖ వైద్యులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ,బివికె కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం మంచికంటి హాల్ లో శనివారం జరిగిన ఉచిత మెడికల్ క్యాంపుకు వందలాది మంది పేషెంట్లు వచ్చారు. బిపి, షుగర్, చెవి ముక్కుగొంతు, పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, మరియు నున్నా నాగేశ్వరరావు , మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి నెల నెలా మెడికల్ క్యాంపు నిర్వహించడం నమ్మకమైన, నాణ్యతకు చిరునామాగా ఈ మెడికల్ క్యాంపు మారింది అని కొనియాడారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ పోస్ట్ లు చాలా ఖాళీగా వున్నాయని, గుండె పరీక్షలు నిర్వహించడానికి ఒక పర్మనెంట్ డాక్టర్ ను నియమించాలని డిమాండ్ చేశారు.ఆరోగ్య రంగంలో నూతన ఆవిష్కరణలు వేగంగా అభివృద్ధి చెందాయి అని ఈ నేపథ్యంలో నిమ్స్ తరహాలో హాస్పటల్ ను ఖమ్మంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు . ఐసియు బెడ్లు సంఖ్య ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చాలా తక్కువగా వున్నాయని, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు బెడ్స్ లేక ప్రయివేటు హాస్పిటల్ కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు.చుట్టుపక్కల వివిధ రాష్ట్రాల నుంచి, వివిధ జిల్లాల నుంచి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి రోజూ వేలాది మంది పేషెంట్లు వస్తున్నారని, సౌకర్యాలు మరింత పెరిగేలా వైద్య సదుపాయాలు ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, మారిన ఆహారపు అలవాట్లు, బిజీ జీవనశైలితో ఎన్నో వ్యాధులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు , రాబోయే కాలంలో మరింతగా ఆధునిక వైద్య సౌకర్యాలు ఈ మెడికల్ క్యాంపులో ఉచితంగా కల్పిస్తామని వారు తెలిపారు. డాక్టర్ డే సందర్భంగా మెడికల్ క్యాంపు కు ప్రతి నెల నెలా తప్పకుండా టైం ఇస్తున్న ప్రముఖ డాక్టర్లు సి.భారవి, పిల్లలమర్రి సుబ్బారావు, జెట్ల.రంగారావు, జి.రాజేష్ వెంకటేశ్వర్లు, భాస్కర్, రమణా రెడ్డి తదితర డాక్టర్లకు మెమెంటో అందించి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనువాసురావు, బివికె మేనేజర్ వై.శ్రీనివాసరావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నరసింహారావు, సుధాకర్ , శివనారాయణ, పి ఝాన్సీ, వాసిరెడ్డి వీరభద్రం, జె వెంకన్న బాబు, పి వాసు, అఫ్జల్ , పి.కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు



# విలువలతో కూడిన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి...

## బ్రహ్మకుమారి గీతా ఉపదేశం







**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 5 /వైరా (అక్షరంన్యూస్)** విద్యార్థులు విద్యార్థి దశలోనే విలువలతో కూడిన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వర విశ్వావిద్యాలయం సంస్థ ఉపదేశకులు గీతా విద్యార్థులకు ఉపదేశించారు. శనివారం వైరా పట్నంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నవీనజ్యోతి అధ్యక్షత ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నవీన్ జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ ఇంటర్ విద్యా మండలి ఈ మధ్యకాలంలో విద్యార్థుల యొక్క మానసిక వికాసానికి మరియు వెల్నెస్ హార్ట్ ఫుల్ నెస్ కార్యక్రమంలో భాగంగా వ్యక్తిత్వ వికాసలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ఉపదేశకుల గీత మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి విలువలు గురించి తెలుసుకోవాలని ,విద్యార్థి దశలో మంచి క్రమశిక్షణతో చదివితే భవిష్యత్తు జీవితం చాలా సంతోషంగా గడపవచ్చు అని తెలిపారు .విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకొని ముందు పోవాలని తెలిపారు. అంకితభావంతో విద్యార్థులు చదువుకోవాలని తెలిపారు. నేర్చుకోవాలని తపనతో చదవాలని తెలిపారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని తెలిపారు .భయంతో చదువు వద్దని ఇష్టంతో చదవాలని కోరారు. అధ్యాపకులు చెప్పేటప్పుడు విద్యార్థులు శ్రద్ధగా వినాలని విజ్ఞప్తి చేశారు. మనల్ని మనం గుర్తుంచుకోవాలి అని మనలో లోపాలను సరిదిద్దుకోవాలని ప్రతి ఒక్కరిలో శక్తి ఉంటుందని దాన్ని గుర్తించి ,దాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన స్టూడెంట్ కౌన్సిలర్స్ శ్రీమతి స్వప్న ఎన్ ప్రసాద్ బాబు సుధాకర్ సర్వేశ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి మానసిక ఇబ్బందులు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమం కళాశాల సిబ్బంది . విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పుచ్చకాయల అచ్చమ్మ దశదిన కర్మకు హాజరై..ఘన నివాళి అర్పించిన.. తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 5/ తల్లాడ (అక్షరంన్యూస్)
ఖమ్మం జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రమ్ మాతృమూర్తి పుచ్చకాయల అచ్చమ్మ దశదిన కార్యక్రమం కామేపల్లి గ్రామంలో వారి స్వగృహం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్ హాజరై పుచ్చకాయల అచ్చమ్మ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య అంజయ్య, షేక్ జమాల్, రవీందర్, కెపి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన.. విద్యార్థులను సన్మానించిన వైరా పోలీసులు .. విద్యార్థులు పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చు

### ఎస్సై పి. రామారావు




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 5/ వైరా (అక్షరంన్యూస్)**
వైరా మండలం రెబ్బవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివి మండలంలోని అత్యధిక మార్కులు సాధించిన రెబ్బవరం గ్రామానికి చెందిన విద్యార్థులు జె మాధవి, షేక్ జమీనా బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం జరిగింది. బాసర ట్రిబుల్ ఐటీ లో విద్యార్థులు సీటు సంపాదించిన విషయాన్ని తెలుసుకున్న వైరా ఎస్సై పి రామారావు పోలీస్ సిబ్బందితో కలిసి శనివారం వైరా పోలీస్ స్టేషన్ లో ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన జై మాధవి, షేక్ జమినాలను శాలువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పి రామారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు పట్టుదలతో చదివి అత్యధిక మార్కులు పదో తరగతిలో సాధించి బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం అంటే వారిలో ఉన్న విద్య నైపుణ్యత వారిని ఆ స్థాయికి తీసుకెళ్లింది అన్నారు .ప్రతి విద్యార్థి కూడా ఈ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని అర్థం చేసుకొని పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని ఆయన అన్నారు .అదేవిధంగా విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ఎస్సై రామారావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు వరప్రసాద్ సూర్య ప్రకాష్ కిరణ్ పలువురు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లింగన్నపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన..

### తాసిల్దార్ శ్రీనివాసరావు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 5 /వైరా (అక్షరంన్యూస్)
వైరా మండలం లింగన్నపాలెం గ్రామంలో ఇండ్ల మధ్య నిల్వచేసిన ఇసుక కుప్పలను తాసిల్దార్ శ్రీనివాసరావు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుకను స్టోరేజ్ చేసుకున్నామని తెలిపిన ఇందిరమ్మ లబ్ధిదారులు తాసిల్దార్ కు తెలిపారు. ఇందిరమ్మ లబ్ధిదారులు 200 రూపాయలతో ప్రభుత్వ కూపన్ తీసుకొని ఇసుకను తరలించుకోవాలని తాసిల్దార్ శ్రీనివాస రావు కోరారు. గ్రామంలో 21 ఇందిరమ్మ ఇల్లు మంజూరైన యని గ్రామస్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే కాజా మోహినిద్దీన్, ముత్త మాల కృష్ణ, ధూళిపాల కిషోర్, కారుమంచి సత్యనారాయణ, చెంగల పరుశురాం ,తోటకూర నాగేశ్వరరావు, కొరకొప్పు ప్రభాకర్ రావు,ఎస్కే కరీం , ఎస్కే సైదా,కొరకప్పు చిన్న పుల్లయ్య , శ్రీనివాసరావు,కందిపప్పుల రాజశేఖర్, ఉగ్గం కృష్ణ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చంగల పరశు రాములు , ముత్తామాల కృష్ణ కారు మంచి జ్యోతి,దూళిపాళ్ళ కిషోర్,ఉగ్గం వెంకట్రావమ్మ పాల్గొన్నారు.



## ఎంపీ రేణుకా చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల. రంగారావు



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 5/ వైరా (అక్షరంన్యూస్)**
హైద్రాబాద్: గాంధీభవన్లో పిసిసి కార్యవర్గ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రివర్యులు శ్రీమతి రేణుక చౌదరి తో పిసిసి ప్రధాన కార్యదర్శులు కట్ల. రంగారావు, పృధ్వి చౌదరి, ఖమ్మం మార్కెట్ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, గుర్రం శ్రీను తదితరులు ఉన్నారు.

## ఈనెల 9న వైరా మండల సిపిఐ మండల మహాసభ..

### అయిలూరు శ్రీనివాస్ రెడ్డి స్తూప ఆవిష్కరణ..హాజరుకానున్న సిపిఐ నేతలు..




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 5/ వైరా (అక్షరంన్యూస్)**
వైరా మండల సిపిఐ 17 మహాసభ
ఈ నెల 9న వైరాలో కమ్మవారి కళ్యాణ మండపం సమీపంలో జరగనుంది, అదే రోజు కామ్రేడ్ అయిలూరి శ్రీనివాసరెడ్డి నూతన స్థూపాన్నిసిపిఐ నేతలు ఆవిష్కరణ ఆవిష్కరించనున్నారని సిపిఐ వైరా మండల కార్యదర్శి యమాల గోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ నాయకులు బాగాం హెమంతరావు ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యర్రా బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాడు రమేష్ తో పాటు పలువురు సిపిఐ నాయకులు పాల్గొన్నారు ఈ మండల మహాసభను విజయవంతం చేయాలని గోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటామని కార్మికులు సమ్మె నోటీసు అందజేత..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/ జూలై 5 (అక్షరంన్యూస్)**
ఈనెల 9వ తేదీ నుండి జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొంటారని తల్లాడ మండల గ్రామ పంచాయతీ కార్మికులు శనివారం తల్లాడ మండల అధికారులకు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సురేష్ బాబు, గ్రామపంచాయతీ ఈవో కృష్ణారావుకు నోటీసు అందించారు. అనంతరం యూనియన్ మండల అధ్యక్షులు సంఘసాని శ్రీహరి మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని, పని భారాన్ని గుర్తించి వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, మురళి, పంచాయతీ కార్మికులు ప్రసన్న, శంకర్, కంటే వెంకటేశ్వర్లు, శిరీష, లక్ష్మి, జ్యోతి, సునీత, రామకృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బడే సాహెబ్





**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 5 (అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఖమ్మం జిల్లా చింతకాని మండలం వందనం గ్రామానికి చెందిన షేక్ బడే సాహెబ్ ఎన్నికైనారు. ఖమ్మం లో దూదేకుల సంఘ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కోర్ కమిటీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ప్రస్తుత ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఉన్న షేక్ బడే సాహెబ్ ను కోర్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. దూదేకుల సంఘం బలోపేతంలో దివంగత మహానేత ఫకీర్ సాహెబ్ సేవలు గాలిబ్ సాహెబ్ సేవలు మరువలేనివని వారి ఆశయ సాధనకు అనుగుణంగా బడే సాహెబ్ పనిచేయాలనిసభాధ్యక్షులుగా వ్యవహరించిన షేక్ సలీం కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పుల్లా సాహెబ్ ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూదేకుల సంఘ ఖమ్మం నగర అధ్యక్షులుషేక్ లతీఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మీరా (గోపాలపురం) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ (క్రైకొండాయిగూడెం) జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి షేక్ ఉద్దండు సయ్యద్ జిల్లా నాయకులు అన్వర్ పాషా షేక్ సుల్తాన్ తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన షేక్ బడే సాహెబ్ మాట్లాడుతూ సంఘ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో దూదేకుల కులస్తులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హైదరాబాద్ మరియు ఖమ్మం లో దూదేకుల సంఘం భవనం నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.

## తొలి ఏకాదశి శుభాకాంక్షలు ... మాజీ ఎంపీ నామ



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 5 (అక్షరంన్యూస్)**
తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని బిఆర్ఎస్ మాజీ లోక్ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శనివారం నాడు మీడియా కు ప్రకటన విడుదల చేసారు. ఇది తెలుగు సంప్రదాయాల్లో ముఖ్యమైన ఆధ్యాత్మిక పర్వదినమని, పవిత్రతకు ప్రతీకగా పరిగణించబడే ఈ రోజున ఉపవాస దీక్ష, ధ్యానాలు చేయడం ద్వారా మనస్సుకు ప్రశాంతతను కలుగుతుందన్నారు. ఈ రోజు “పేలాల పండుగ”గా కూడా ప్రసిద్ధి చెందిందని, మన ఆచారాలను పాటిస్తూ సత్యము, శాంతి, సేవా మార్గంలో ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిలో ధర్మబద్ధమైన ఆలోచనలు, సత్సంకల్పాలు కలిగించాలని, ఆధ్యాత్మిక చింతనతో పాటు సమాజంలో సేవా భావనను పెంపొందించుకోవాలన్నారు. కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసి, సంస్కృతి, సంప్రదాయాల పట్ల యువతలో అవగాహన పెంపొందించాలన్నారు. భగవంతుడి అనుగ్రహంతో ప్రతి ఒక్కరికీ ఆరోగ్యాన్ని, ఐశ్వర్యాన్ని, ఆనందం లభించాలని ఆకాంక్షించారు.

## మొహర్రం త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక .. మాజీ ఎంపీ నామ



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 5 (అక్షరంన్యూస్)**
మొహర్రం త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక అని బిఆర్ఎస్ మాజీ లోక్ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. విశ్వాసం, న్యాయం కోసం మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవడమే మొహర్రం ప్రత్యేకత అని స్పష్టం చేశారు. మానవజాతిలో త్యాగం, శాంతి, న్యాయం వంటి ఆదర్శాలు మనలో ఎప్పటికీ స్ఫూర్తి నింపుతాయని తెలిపారు. మంచితనం, ధర్మబద్ధత, సేవా మార్గాన్ని గుర్తు చేసుకునే సందర్భమే మొహర్రం అని అభిప్రాయపడ్డారు. ఇమామ్ హుస్సేన్ లాంటి మహోన్నత వ్యక్తుల త్యాగాల నుంచి నేటి తరాలు నేర్చుకోవలసినవి ఎంతో ఉన్నాయని నామ పేర్కొన్నారు. ఈ రోజు త్యాగాన్ని మాత్రమే కాక, ఆ త్యాగం వెనుక ఉన్న విలువలను గుర్తు చేసుకుంటేనే నిజమైన అర్థం దక్కుతుందని అభిప్రాయపడ్డారు.

## జూలై 9న సమ్మె కు సన్నద్ధం కావాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్.
- హైర్ బస్ ఓనర్స్ కు సమ్మె నోటీసులు ఇచ్చిన హైర్ బస్ సీఐటీయూ కార్మికులు.
- నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు ఐక్యంగా ఉద్యమలు నిర్వహించాలి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 5 జూలై /అక్షరం న్యూస్: కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి సిద్దమైన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని, ఇరవై తొమ్మిది కార్మిక చట్టాల అమలుకు సమరశీల పోరాటాలు తప్పవని,దానిలో భాగంగానే జులై 9 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె కి కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని, ఈ పిలుపుని జిల్లా లో అత్యంత జయప్రదంగా నిర్వహించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అన్నారు. ఎయిర్బస్ యూనియన్ ఆధ్వర్యంలో ఓనర్లకు సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భూక్య రమేష్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలోనే కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కరానికి,కార్మిక భద్రథ కి,సంక్షేమానికి అనేక పోరాటాలు చేసి కార్మిక చట్టాలను సాధించుకున్నారని అన్నారు.కార్మిక చట్టాలని కరోనా కాలంలో మోడీ ప్రభుత్వం ముజువాణి ఓటుతో పార్లమెంట్ లో మార్పులు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని అన్నారు. కార్పొరేట్ యాజమాన్యాలను సంతృప్తి పరచడానికి,వారి ఆదాయాలను మరింత రెట్టింపు ఛేయడానికి,కార్మిక వర్గం ముల్గులు పీల్చి పిప్పి చేయడానికి నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు.ఇప్పటికే దేశం లోని బిజెపి పాలిత రాష్ట్రాలలో నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తున్నారని,బిజెపి మిత్రుడుగా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏడాది పాలను పూర్తైనా సందర్భం లో కార్మికులకు ఎనిమిది గంటల పని స్థానంలో పది గంటల పని దినాన్ని అమలు చేస్తున్నారన్నారు.కాంగ్రెసు పాలిత కర్ణాటక,రాజస్థాన్ లలో నాలుగు లేబర్ కోడ్ ల అమలుకు రంగం సిద్దమ్ చేశారన్నారు.ఏ ప్రభుత్వం అధికారం లో ఉన్నా,కార్మిక వర్గాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం తప్ప మరొకటి లేదన్నారు.కార్మిక చట్టాల పరిరక్షణ కొరకు జులై 9 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ని జిల్లా అన్ని రంగాల్లో అత్యంత జయప్రదంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు వైవి రామారావు హెయిర్ బస్ యూనియన్ కార్యదర్శి కత్తి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ బానోత్ కిషన్ నాయక్ మహనీయుడు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 5 జూలై /అక్షరం న్యూస్ : స్వర్గీయ బానోతు కిషన్ నాయక్ పెద్దకర్మ కార్యక్రమం పాల్వంచలోని తనుష్ గ్రాండ్ లో శనివారం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు సంస్కరణ సభకు హాజరయ్యారు.కిషన్ నాయక్ సేవలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశ నుంచి ఉద్యమాలు చేశాడని బంజారా జాతిని జాగృత పరచడానికి పాటలు పాడేవాడని,మంచి రచయిత అని ముగ్గురు పిల్లలను డాక్టర్లను చేసి తన భార్య విజయలక్ష్మిని రాజకీయంగా ప్రోత్సహించాడని కిషన్ మహనీయుడు అంటూ గుర్తు చేసుకుని పలువురు కంటతడి పెట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,మాజీ ఎంపీ సీతారాం నాయక్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని),కోనేరు పూర్ణ,కొత్వాల శ్రీనివాస్,ఎడవల్లి కృష్ణ,కృష్ణ,గణేష్, అర్జున్ రావు,విగ్నేష్,బీఆర్ఎస్ నాయకులు కాంపెల్లి కనకేష్,సింధు తపస్వి,బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్,లయన్స్ క్లబ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్,యుటిఎఫ్ నాయకులు దస్తగిరి,ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు,వైద్యులు,పట్టణ ప్రముఖులు,న్యాయవాదులు, పార్టీలకతీతంగా, ప్రముఖులందరూ హాజరయ్యారు.

## ఎల్లారెడ్డి మండల పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా: పద్మ పండరి



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జులై 5/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి సంఘ భవనంలో ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు వి ద్య రవికుమార్ నేత డివిజన్ అధ్యక్షుడు దేవసాని పోశెట్టి నేత జిల్లా కార్యవర్గ స భ్యులు పర్స కాశీరం నేత ఆధ్వర్యంలో శని వారం జరిగిన సమావేశంలో నూతన మం డలకార్యవర్గాన్నిఏకగ్రీవంగాఎన్నుకున్నారు

ఎల్లారెడ్డి మండల పద్మశాలి అధ్యక్షులుగా పద్మ పండరి నేత ప్రధాన కార్యదర్శిగా శేర్ల ప్రభువులునేత ఉపాధ్యక్షులుగా గుజ్జరి ల క్ష్మీనారాయణ నేత షేర్ల విట్టల్ నేత కోశా ధికారిగా కొంక ఆంజనేయులునేత సహాయ కార్యదర్శిగా సంబారపు సాయిలునేత మ హేశ్వరం రవినేతముఖ్య సలహాదారులుగా విద్య రవికుమార్ నేత సలహాదారులుగా గంజి లక్ష్మీనారాయణ నేత గొంట్యాల పాప య్య నేత డైరెక్టర్లుగా శేర్ల సంగమేశ్వర్ నేత గోష్క గణపతి నేత చుంచు నారాయణ నే త నాగుల ఈశ్వర్ నేత మలిపెద్ది లింగ మూర్తినేత మహిళ డైరెక్టర్ గా చిట్టిమల్లె అ రుణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

# జూలై 9 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి జేఏసీ పిలుపు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 5 జూలై/ అక్షరం న్యూస్: కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న కొత్త లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని, కోల్ ఇండియా, సింగరేణి సంస్థలకు బొగ్గు బ్లాక్ లను కేటాయించాలని ఏఐటీయూసీ , ఐఎన్టియూసి, సిఐటియు, టిబిజికేఎస్ నాయకులు పేర్కొన్నారు. కొత్తగూడెం ఏరియా పీవీకే 5గనిలో ఐఎన్టియూసి పిట్ కార్యదర్శి చిలక రాజయ్య అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్ లో ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్,ఏ ఐ టీ యు సి డిప్యూటీ జనరల్ సెక్రటరీ సారయ్య సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ జె రమేష్, టీ బి జి కె ఎస్ వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య తదితర నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కొత్త లేబర్ కోడ్లను అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుందని ఈ కొత్త లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను హరిస్తాయని వీటి అమలు ప్రతిపాదనలను ఉపశమరించుకోవాలని దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఆందోళన చేస్తున్న మోడీ ప్రభుత్వం పెడ పెడచెవిన పెడుతుందని పేర్కొన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ అమలు అయితే పర్మిట్ ఉద్యోగ స్థానంలో ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ వస్తుందని, యూనియన్లను నిర్వీర్యం చేసే విధంగా , యూనియన్ రిజిస్ట్రేషన్ రద్దు అధికారం రిజిస్ట్రార్ కు కల్పించబడిందని, భవిష్యత్తులో కొత్త యూనియన్ రిజిస్ట్రేషన్ ప్రారంభము అయ్యే అవకాశాలు లేవని తెలిపారు. మేనేజ్మెంట్ తన ఇష్టం వచ్చిన వారిని గుర్తింపు సంఘంగా నియమించుకోవచ్చని ఈ కోడ్ లో ఉందని అన్నారు. సీఎం పిఎఫ్ కాంట్రిబ్యూషన్ 12 శాతం నుండి 10 శాతానికి తగ్గించే విధంగా ఉందని దీని మూలంగా ఉద్యోగులకు రిటైర్డ్ అయ్యే సమయానికి లక్షలాది రూపాయలు నష్టం జరుగుతుందని కంపెనీకి నష్టం వస్తే పీఎఫ్ అమౌంట్ నుండి రిక్వెరీ మినహాయింపు పొందవచ్చు అని తెలిపారు. లేబర్ ఇన్స్పెక్టర్ పేరు ఫెసిలిటేటర్ గా మార్చారని కార్మికులకు అనుకూలంగా ఉండే అతను యాజమానికి అనుకూలంగా మారే అవకాశాలు ఉన్నాయని ఈ కోడ్లో ఉందని తెలిపారు. కేంద్ర కార్మిక సంఘాలు రాష్ట్ర , ప్రాంతీయ కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జులై 9 సమ్మె జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, జె గట్టయ్య, కత్తెర్ల రాములు,సందబోయిన శ్రీనివాస్, హుమాయూన్, ఎస్ నాగేశ్వరావు, భూక్యా రమేష్,డీవీ రమణ,కుర్ర రమేష్,సాయిపవన్,రాంచందర్,అదేవిదంగా ఐ ఎన్ టీ యు సి నుండి డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక రాజేశ్వర్ రావు, పోశం శ్రీనివాస్, సకినాల సమ్మయ్య, చిలక రాజయ్య, సీతారాం, హుస్సేన్, సాంబమూర్తి, బాలు,శంకర్, రామ్మోహన్, వీరన్న, సి ఐ టీ యు జిల్లా అధ్యక్షులు ఏ జె రమేష్ విజయగిరి శ్రీనివాస్,నర్సింహారావు, రమేష్, టీ బి జి కె ఎస్ కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, వెంకటేశ్వర్లు,డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 7న జరిగే ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- మాదిగ జాతి ఉద్యమ చరిత్రను సమా జానికి అందించాలి
- అన్ని వర్గాల ప్రజలను జెండా ఆవిష్కరణ కు ఆహ్వానించాలి
- ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా ఇంఛార్జి: మంథని సామ్యేల్ మాదిగ



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ జూలై 5/ అక్షరంన్యూస్: ఈనెల 7న జరిగే ఎంఆర్పి ఎస్31వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ కామారె డ్డి జిల్లా ఇన్చార్జ్ మంథని సామ్యల్ మాదిగ పిలుపునిచ్చారు శనివారం ఎల్లారెడ్డిపట్టణ కేంద్రంలో ఎంఆర్ పిఎస్ ముఖ్య నాయకు లతో ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేశా రు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముప్పై సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎ న్నో అవమానాలు అవరోధాలు ఎదుర్కొం టూనే మాదిగలతో పాటు ఎస్సీ కులాలు స మాజంలోని ఇతర కులాలకు కూడా ఎన్నో హక్కులుఅవకాశాలు సాధించిందని అం దులో ప్రధానంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకర ణ సాధించడంఅని అన్నారుఈకార్యక్రమం లో సీనియర్ నాయకులు కంతి పద్మారావు మాదిగ మండల అధ్యక్షులు రామగల్ల శివా నందం మాదిగ పట్టణ అధ్యక్షులు రొడ్డ నరే ష్ మాదిగనాయకులుశివంగుసామ్యేల్ మాదిగరొడ్డ ఆగమయ్య బక్కోల్ల రాజుమర్ల బాలరాజు సింధు ప్రవీణ్ తదితరులుపాల్గొ న్నారు

## ఓర్వలేని తనమా, లేక కక్ష సాధింపుల!

- వ్యాపారలే శత్రువులలేదా మిత్రుల!
- సన్ సి ఫ్యాషన్ మెన్స్ వేర్ యజమాని ఆవేదన.




హుస్నాబాద్/సిద్ధిపేట జులై 05(అక్షరం న్యూస్)

హుస్నాబాద్ గ్రామ నివాసిని కష్టాన్ని ఇష్టంగా మలుచుకొని కుటుంబ జీవన సాగిస్తూ వ్యాపార అభివృద్ధిని పెంపొందించిందికు (సన్ సి ఫ్యాషన్ మెన్స్ వేర్,) బట్టల షాపు పెట్టుకొని గత నెల 11 నాడు ప్రారంభోత్సవం చేసుకున్నారు. షాపులోని ఒక్కొక్కటి పరికరాన్ని రిపేర్ చేసుకుంటు వస్తున్న యజమాని గురువారం రోజున సీ.సీ కెమెరాలు ఫిట్టింగ్ నిర్మాణం చేసుకుందామని షాపులో ఉన్న (డి.వి.ఆర్ హార్డ్ డిస్క్) కోసం వెతికితే దొరకలేదు. గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకుపోయారని ఆలోచిస్తుండగా శనివారం రోజు షాపు తీస్తామని వెళ్లేసరికి ఫ్లెక్సీలు కట్ చేశారు. అనుమానాస్పదంగా ఎవరో కావాలని చేసినట్లుగా కనిపించడంతో షాపు యజమాని మనోవేదనకు గురయ్యాడు. అనంతరం పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చారు.ఈ సంఘటన వ్యాపారస్తులు చేశారా? పక్కన వాళ్ళు చేశారా? ఎదుటి వారు చేశారా? అనేది పోలీసు యంత్రాంగం దర్యాప్తు చేయాలని యజమాని కోరాడు. దీనికి సంబంధించిన బాధ్యులపై చట్టరీత్యాలు తీసుకోవాలని యజమాని కోరాడు.

## గండ్ర సత్యం కి టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా ఘన నివాళి...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 5 (అక్షరంన్యూస్)

కల్లూరు: చెన్నూరు గ్రామంలో ఇటీవల మరణించిన గండ్ర సత్యం దశదిన కర్మలో పాల్గొని, ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## మన్నే చంటి అమ్మని పరామర్శించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 5 (అక్షరంన్యూస్)

కల్లూరు: చెన్నూరు గ్రామానికి చెందిన మన్నే చంటి అమ్మ ని ఆరోగ్య రీత్యా పరామర్శించిన టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## వేపురి మంజూరయ్య ని పరామర్శించిన.. టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 5 (అక్షరంన్యూస్)

కల్లూరు: లింగాల గ్రామానికి చెందిన వేపురి మంజూరయ్య ని ఆరోగ్య రీత్యా టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## ఇంటి పనీ వర్కవుట్ అవుతుంది

మనం ఇంట్లో రకరకాల పనులు చేస్తూ ఉంటాం. ప్రతి పనికీ కొన్ని క్యాలరీలు ఖర్చవుతూ ఉంటాయి. రోజూ శ్రద్ధగా ఇంటి పనులు చేస్తూ సులువుగా బరువు తగ్గవచ్చు అంటున్నారు నిపుణులు. ఆ వివరాలు...

పనులన్నింటిలోకి సులువైనది ఇల్లు ఊడవడం. కొద్దిగా వంగి మెల్లగా నడుస్తూ చీపురుతో ఇల్లు ఊడవడం అలాగే తడిగుడ్డతో ఇల్లు, ఫర్నిచర్ తుడవడం వల్ల తెలియకుండానే శారీరక శ్రమ చేసినట్లవుతుంది. తేలికపాటి వ్యాయామం చేసిన ఫలితం దక్కుతుంది.

# రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో

# మౌలిక వసతుల కల్పనకు చర్యలు...









- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో చేపట్టాల్సిన మైనర్ మరమ్మత్తులపై నివేదిక అందించాలి..
- రెసిడెన్షియల్ విద్యా సంస్థల నుంచి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి..
- ఖమ్మం నగరంలోని రెసిడెన్షియల్
- విద్యాసంస్థలను సందర్శించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 5 (అక్షరంన్యూస్)

రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరం దానవాయిగూడెంలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల (బాలికలు), కోయచిలక క్రాస్ రోడ్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల, మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి సోషల్ వెల్ఫేర్ గురుకులం లో కోటి యాభై లక్షల రూపాయలతో మంజూరు చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించి, పూర్తి చేయాలన్నారు. ప్రహారీ గోడ నిర్మాణం, గురుకులంలోని వాటర్ ట్యాంక్ కు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాను అందించి నీటి సమస్య రాకుండా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

గురుకులంలోని డార్మెంటరీ, టాయిలెట్ బ్లాక్స్ పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల నమోదు వివరాలను అడిగి తెలుసు కున్నారు. గురుకులంలో చేపట్టాల్సిన మైనర్ మరమ్మత్తు పనులపై నివేదిక అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డైనింగ్ హాల్ లో టేబుల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

క్రొత్త స్టాండ్ వద్ద నున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలికలు)లో 10 లక్షల రూపాయలతో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా అదనంగా రెండు డార్మెంటరీ బ్లాక్ ల ఏర్పాటు, పై అంతస్తులో మరో ఆరు రూమ్ లను నిర్మించేందుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యా సంస్థలో చదువుకొని ఐఐటీ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలు సాధిస్తున్నారని, మన జిల్లా నుంచి కూడా గొప్ప ఫలితాలు సాధించేలా విద్యార్థులను మోటివేట్ చేయాలని అన్నారు.

అనంతరం కోయచలక క్రాస్ రోడ్డు వద్ద గలమైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి, విద్యార్థినులకు ప్రతి రోజూ కొంత సమయం చదువుకొనే విధంగా, కొంత సమయం క్రీడలకు కేటాయించాలని, మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. మనం బాగా చదువుకుంటే చాలా అవకాశాలు మనకు ఎదురు చూస్తాయని, ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు.

మైనార్టీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల వద్ద ఉన్న కోతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ప్రస్తుతం పాఠశాలలో అవసరమైన గ్రిల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

మహాత్మా జ్యోతి బా పూలే విద్యా సంస్థ వద్ద స్ట్రీట్ లైట్ సమస్య, త్రాగునీటి సరఫరా సమస్యలు పరిష్కారం చేయాలని, టాయిలెట్ బాక్స్ మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ కమ్యూనిటీ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సోషల్ వెల్ఫేర్ జోనల్ అధికారి స్వరూపా రాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురందర్, ప్రిన్సిపాళ్లు విజయదుర్గా, శైలజ, రాజ్యలక్ష్మి, ఆర్ఎల్సి అరుణకుమారి, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.










## పీరీల ఊరేగింపు

జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జులై 05 :

గ్రామాల్లో మొహర్రం వేడుకలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం పలు గ్రామాల్లో డప్పు చప్పుళ్ల మద్య పీరీలను ఊరేగించారు. కులమ తాలకతీతంగా పీరీల వద్దకు భక్తులు చేరుకొని భక్రి శ్రద్ధలతో కుడుక, ఊదు, బెల్లంతో మొక్కులు తీర్చు కున్నారు. పీరీలతో యువకులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి, దీంతో అయా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది



## ట్రిపుల్ ఐటీ కి ఇద్దరు మైనారిటీ గురుకుల విద్యార్థుల ఎంపిక



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జులై 5/అక్షరం న్యూస్: బాసర ట్రిపుల్ ఐటి కి తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల లింగంపేట నుండి ఇద్దరు విద్యార్థులు తోట నిక్షయ పా ల్య రాహుల్ లుఎంపికైనట్లు శనివారం పా ఠశాలప్రిన్సిపల్ వెంకట్ రాములుతెలిపారు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యా య బృందం అభినందించి మరింత కష్టప డి చదివి మంచి భవిష్యత్తును రూపొందించుకోవాలని సూచించారుచదువుకున్న పా ఠశాలతో పాటు తల్లిదండ్రులకు మంచి పే రు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించా రు ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం సిబ్బంది పాల్గొన్నారు

## మంగపతి కి టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా పరామర్శ..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 5 (అక్షరంన్యూస్)

కల్లూరు: లింగాల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేవరపల్లి మంగపతి ని ఆరోగ్య రీత్యా టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు పరామర్శిన్షరు.త్వరగా కోలుకోవాలని ఆయన ఆకర్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన రామగిరి లావణ్య



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 05 అక్షరం న్యూస్

రామగిరి మండలం ముస్త్యాల గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలు మంజూరయ్యాయి.శనివారం నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు లు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమ గ్రామానికి మరిన్ని అంతర్గత రోడ్లకు నిధులు కేటాయించాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు. మంత్రి శ్రీధర్ బాబు హయాంలో మంథని నియోజక వర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కేవలం శ్రీధర్ బాబు మాత్రమేనని స్పష్టం చేశారు.

## తాళ్లూరి భారతి కి ఘన నివాళులు అర్పించిన... టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 5 (అక్షరంన్యూస్)

కల్లూరు: లింగాల గ్రామానికి చెందిన ఇటీవల తాళ్లూరి భారతి మృతి చెందారు.శనివారం వారి గ్రామంలో భారతి దశదిన కర్మలో పాల్గొని, ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను టిజీ ఐడిసీ ఛైర్మెన్ మువ్వా విజయబాబు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## పల్లాను పరామర్శించిన బీఆర్ఎస్ నేతలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జులై 05: జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డిని శనివారం రఘునాథపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఇటీవల ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ప్రస్తుతం. హైదరాబాద్ లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పల్లాను నేతలు కలిశారు. ఈ సందర్భంగా వారు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో జిల్లా నాయకులు మడ్లపల్లి రాధాకృష్ణ( రాజు), రాజేందర్, జిల్లామహిళా నాయకులు మడ్లపల్లి సునీత, విజయ, పి, రాధ, మాలోతు హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షర న్యూస్) జూలై 05: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జాతీయ, రాష్ట్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియ న మండల కన్వీనర్ పొదల నాగరాజు కార్మికులకు పిలుపునిచ్చారు. మండలంలోని అశ్వరావుపల్లి గ్రామంలో శనివారం దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను సిఐటియు ఆధ్వర్యంలో ఆవిష్కరించార కార్యక్రమంలో ఆశా వర్కర్లు యాదలక్ష్మి, కుర్ర మాధవి. పొన్నగంటి అనిత పంచాయతీ కార్మికులు రామచంద్రు. రామల్లయ రాజశేఖర్, ఆటో యూనియన్ నాయకులు తూరుకొండ అశోక్, నవీన్, కృష్ణ, జూలూరి వేణు తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే





ఓదెల/ పెద్దపల్లి జులై 05(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని గ్రూప్ నారాయణపేట గ్రామానికి చెందిన రాపర్తి రాజు యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా మృతుడి సగృహానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అదేవిధంగా తన భర్త గ్రామంలో ఇటీవల మృతి చెందిన సూర్య నివాసానికి వెళ్లి మృతి కుటుంబ సభ్యులను కలిసి ప్రమాషించారు ఎమ్మెల్యే వెంటా వాటి కార్యకర్తలు మండల నాయకులు పాల్గొన్నారు

## ఇంటికొక ఇంకుడు గుంతను నిర్మించుకోవాలి

**ఏపీఎం సారయ్య**



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూలై 05: ఇంటికొక ఇంకుడు గుంతను నిర్మించుకునేటట్లు మహిళ సంఘాల సభ్యులు ప్రజలనుచైతన్యపర్చాలని ఐకేపీ ఏపిఎం కె.సారయ్య అన్నారు. మండల కేంద్రంలోని నవభారతి మండల సమాఖ్య ఆవరణలో నిర్మిం చిన నాలుగు ఇంకుడు గుంతలను ఏపిఎంతో పాటు సీసీలు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ గ్రామైఖ్య సంఘాలలోని గ్రామ సంఘం కార్యాలయం వద్ద వివోఏలు, మహిళ సంఘాల సభ్యులు సామూహికంగా ఇం కుడు గుంతలు నిర్మించాలని స్వయం సహాయక సంఘంలో ఉన్న ప్రతి సభ్యురాలు తమ ఇంటి ఆవరణలో ఇంకుడు గుం తలను నిర్మించుకుని నీటి నిల్వలను పెంచడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో ఐకేపి సీసీలు సూత్రపు సంపత్, రీనావతి, ఎల్లస్వామి, భాగ్యలక్ష్మి, సరోజన, ఉమ, జంపయ్య, ఎంఎస్ఏ శివారెడ్డి, అపర్ణ తదితరులు పాల్గొన్నారు

## అన్నపూర్ణ కాలనీలో ఆషాడ మాసం గోరింటాకు సంబరాలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్ టి పి సి అన్నపూర్ణ కాలనీ మన వీధిలోని మహిళలు శనివారం ఆషాడ మాస గోరింటాకు సంబరాలను ఘనంగా నిర్వహించారు సాంప్రదాయాన్ని పాటిస్తూ గోరింటాకు చెట్టు నుండి స్వయంగా ఆకులు తెంపుకొని వాటిని చేతితో రుబ్బుకొని చేతులకు కాళ్లకు వేసుకుంటూ స్నేహబంధాలను మరింత బలపేతం చేసుకున్నారు. గోరింటాకు అందానికి కాకుండా ఇది చల్లదనం వేడి తగ్గించేందుకు ఔషధం లాగా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. మన వీధి మహిళలందరూ ఒకచోట చేరి పాటలు పాడుకుంటూ ఆనందంతో మహిళలు గోరింటాకు సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల అనురాధ, అల్లాడి కళావతి, సూరం లక్ష్మి, వాల రాజ్యం, ఉప్పు హరిత, జువ్వాడి జ్యోతి, వేముల శారద, చాటకొల్ల విజయలక్ష్మి, కంది సుజాత, రాజ్యలక్ష్మి, మౌనిక, భూలక్ష్మి, మంగ, పద్మ, నరసమ్మజ లావణ్య, తదితర మహిళలు ఉత్సవంగా పాల్గొన్నారు.

# నారాయణపురం రైతుల ఆధ్వర్యంలో 5 వ రోజు కు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

### ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు అని రైతుల ఆవేదన



మహబూబాబాద్ / కేసముద్రం / జూలై 8 /అక్షరం న్యూస్ :-ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం తమ వ్యవసాయ భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండలంలోని నారాయణపురం గ్రామంలో చేస్తున్న రిలే నిరాహార దీక్ష శనివారం నాటికి ఐదు రోజులకు చేరింది.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ఫలితం మాత్రం శూన్యంగా ఉందని, పాలకులు రైతులకు పట్టాలు ఇస్తామని హామీలు ఇవ్వడం తప్ప పనిలో మాత్రం ఫలితం లేకపోయిందన్నారు.పట్టాదారు పాసుపుస్తకాలు లేక మా గ్రామంలోని రైతులకు, రైతు భరోసా ఇతర ప్రభుత్వ పథకాలు అందడం లేదని, తక్షణమే పాలకులు స్పందించి, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వీడి మా గ్రామ రైతులకు ఎంజాయ్మెంట్ సర్వే ప్రకారం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు.2025 ఫిబ్రవరి, మార్చి నెలలో ఎంజాయ్ మెంట్ సర్వే లిస్టును నేటి వరకు ప్రచురించలేదని, టి ఎం 33 కింద 145 దరఖాస్తులు సుమారు 400 ఎకరాలు 2022 నుండి దరఖాస్తులు రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో పెండింగ్ ఉన్న, ఎంజాయ్ మెంట్ సర్వేలో లేని రైతుల పేర్లు దాదాపు 80 ఎకరాలు భూమి రెవెన్యూ రికార్డులో నమోదు చేశారని, తొలగించాలని రెండు సంవత్సరాల నుండి అధికారులకు మొరపెట్టుకున్న పట్టించు కోవడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోకి వచ్చిన తర్వాత జీవో నెంబర్ 94 ఇచ్చిన సుమారు 90 ఎకరాలు రైతు పేరు తండ్రి పేరు అడవిగానే ఉందని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంవీడి రైతులకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎడవెల్లి వెంకట్ రెడ్డి ,మిరియాల నరసింహారెడ్డి, మిరియాల యాకుబ్ రెడ్డి, మణికంఠ చుక్కారెడ్డి, సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి, కొయ్యగూరి రాంరెడ్డి,నెలకుర్తి వెంకట్ రెడ్డి, ధరావత్ గోలు, ధరావత్ రమేష్, హేమ్లా, అచ్చాలి, పద్మ ,సులోచన, కైక తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి మల్కాపూర్‌లో ఘనంగా మొహరం పీర్ల పండుగ





జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై ఐదు పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి సమీపంలోని మల్కాపూర్ గ్రామంలో మొహరం పీర్ల పండుగను ఆదరణతో, భక్తి శ్రద్ధలతో జరిపారు. పీర్లను అందంగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీర్లకు పూలతో, తాడుతో, కొత్త వస్త్రాలతో శోభ కలిగించారు. గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని పండుగను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రత్యేకంగా వంటకాలు సిద్ధం చేశారు. ప్రతి ఇంటి నుండి భక్తులు తాము తయారు చేసిన ప్రసాదాలను తాడులపై సమర్పించారు. వివిధ రకాల వంటలతో కూడిన అన్నదానం నిర్వహించబడింది. మట్టి కుండలతో సాంప్రదాయ పద్ధతిలో భోజనాలు సిద్ధం చేసి పీర్లకు నివేదించారు.

మత సామరస్యానికి ప్రతీకగా పరిగణించబడే ఈ పండుగకు అన్ని వర్గాల ప్రజలు హాజరయ్యారు. ప్రత్యేకంగా యువత, పిల్లలు, వృద్ధులు ఈ పీర్ల దర్శనానికి తరలివచ్చారు. పీర్ల ప్రాంగణమంతా భక్తిమయ వాతావరణంతో కమ్ముకోగా, శాంతి, ప్రేమ, సమరసతకు సందేశమిచ్చే పీర్ల పండుగ గ్రామంలో విశేష ఆకర్షణగా నిలిచింది.మల్కాపూర్ గ్రామస్థుల సమూహ కృషితో ఎంతో సమర్థవంతంగా ఈ కార్యక్రమం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

# ఆర్థిక వైఫల్యాలకు చికిత్స లేదా ?

**హైదరాబాద్,జులై 5** :అక్షరం న్యూస్

బ్యాంకులకు లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారంతా విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. దేశంలోనే ఉన్న మరికొందరు ఎగవేతదారులు రాజకీయా లను అడ్డం పెట్టుకుని దర్జాగా బతికేస్తున్నారు. రాజకీయా ల్లో ఉంటూ అవినీతికి పాల్పడుతున్న వారు పదవులు వెలగబెడుతున్నారు. రాష్ట్రాల వనరులను లూటీ చేసిన వారు,దేశ సంపదను లూటీ చేసిన వారు పదవులతో మనలను పాలిస్తున్నారు. రాజకీయ నాయకుల, వ్యాపారుల అవినీతి కారణంగా దేశ వనరులు దెబ్బతింటున్నాయి. ఖజానా ఖాళీ అవుతోంది. వారి జీత భత్యాలు, వారి విలాసాల కారణంగా లక్షల కోట్లు ఏటా వృధా అవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకులను మేపడానికి అవుతున్న లెక్కలు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. అధికారం, దర్పం అనుభవించడానికే చాలామంది రాజకీయాల్లో ఆసక్తి చూపుతున్నారు. కానీ సామాన్యులు, ఓట్లేసిన వారు మాత్రం అడుక్కునే పరిస్థితి కల్పించి వారికి బిచ్చమేస్తున్నారు. కిలోరూపాయి బియ్యం, పెన్షన్ల పందేరాలతో పాలనను చేస్తున్నట్లు భ్రమింప చేస్తున్నారు. అవినీతి, అక్రమాల కట్టడి చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారు. అనేక అక్రమాలు వెలుగుచూస్తున్నా..అరికట్టడంలో విఫలం అవుతున్నారు. అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక అశ్లీలత పెరిగిపోయింది. అశ్లీల వెబ్‌సైట్లను అరికట్టడం లేదు. పాన్,గుట్కా మందులకు సంబంధించి ప్రకటనలు యదేచ్ఛగా టీవీల్లో వచ్చేస్తున్నాయి. అశ్లీల ప్రకటనలు కూడా యువతను పెడదారి పట్టిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ఇటీవలి కాలం వరకు లోన్ యాప్ వాల్లు చేసిన హింసాకాండ అంతా ఇంతాకాదు. వడ్డీలతో డబ్బులు సంపాదించాలనుకున్న వారు ఇలా ఏర్పాటు చేసి ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న తీరును చూశాం. ఇక దేశంలో విరవివిగా రుణాలు ఇచ్చి, ఉపాధిరంగాలను ప్రోత్సహిస్తే యువత సమస్య తీరేది. నిరుద్యోగు లకు ఉపాధి దక్కేది. భారతీయ బ్యాంకులు సామాన్యులకు రుణాలు ఇవ్వండంలో ఎంత కఠినంగా ఉంటున్నాయో వేరుగా చెప్పనక్కర లేదు. సూటుబూటు వేసుకుని వచ్చే వారికి అప్పనంగా వేలకోట్లు కట్టబెట్టి రుణాలు ఇస్తున్న బ్యాంకులు.. సామాన్యులకు మాత్రం లక్ష ఇవాలంటే సవాలక్ష కొర్రీలు పెడుతున్నాయి. మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారు ఇలాగే బ్యాంకులకు వేలకోట్లు ఎగవేసి విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో వీరిని పట్టుకుని తీసుకుని రావడంలో పూర్తిగా విఫలం అయ్యారు. నిజానికి మన బ్యాంకులు సులభంగా పేద, మధ్య తరగతి ప్రజలకు రుణాలు ఇచ్చినట్లయితే ఉపాధి రంగం బలపడేది. పెట్టుబడుల కోసం విదేశాల చుట్టూ తిరగాల్సిన అవసరం వచ్చేది కాదు. లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారిని ఏమీ చేయలేక బ్యాక్లరు చేతులెత్తేస్తు న్నారు. రాయపాటి సాంబశివరావు లాంటి రాజకీయవేత్తలు వందల కోట్లు ఎగవేసినా కిమ్మనరు. నిజానికి ఏళ్లతరబడి బ్యాంకుల్లో అకౌంట్లు పెట్టి నడుపుతున్న సామాన్యుల అవసరాలను గుర్తించడంలో బ్యాంకులు పూర్తిగా విఫలమయ్యాయని చెప్పాలి. ప్రధాని ప్రవేశ పెట్టిన రుణ పథకాలు కూడా సామాన్యులందరికీ అందడం లేదు. అలాగే ప్రజలు కూడా ఇచ్చిన రుణాలు చెల్లించాలన్న శ్రద్ధ కనబర్చకపోవడం కూడా ప్రధాన కారణంగా చూడాలి. రుణమిస్తే ఎగవేయవచ్చన్న ఆలోచన కూడా ప్రజల్లో బాగా బలపడిపోయింది. అందుకే ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు ప్రజల అవసరాలను గుర్తించి వారిని లోబర్చుకుంటున్నారు.



# ఐశ్వర్-అభిషేక్ బచ్చన్‌ల విడాకుల పుకార్లు

### రూమర్స్‌ను మేము పట్టించుకోమన్న అభిషేక్




కొన్ని రోజులుగా అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ విడాకులు అంటూ నానా రకాల రూమర్స్ వస్తున్నాయి. కానీ వాటిపై వీరిద్దరూ స్పందించట్లేదు. తరచూ వీరిద్దరూ వేర్వేరుగా కనిపిస్తుండటంతో ఈ రూమర్లు మరింత పెరుగుతున్నాయి. తాజాగా అభిషేక్ బచ్చన్ వీటిపై ఇన్ డైరెక్ట్ గా స్పందించాడు. సోషల్ మీడియాలో వచ్చే వాటిని మా ఇంట్లో పెద్దగా పట్టించుకోం. కేవలం వర్క్ గురించి మాత్రమే మేం డిస్కస్ చేసుకుంటాం. ఖాళీగా ఉంటే అందరం కుటుంబ విషయాలను పంచుకుంటాం. మా అమ్మ, నా భార్య బయటి విషయాలను ఇంట్లోకి అస్సలు తీసుకురారు. బయట ఎన్ని రకాల రూమర్లు వచ్చినా వారు పెద్దగా పట్టించుకోరు. రీసెంట్ గా ఇలాంటివి మా గురించి ఎక్కువగా వస్తున్నాయి అంటూ అభిషేక్ పరోక్షంగా తమ విడాకుల రూమన్స్‌పై తెలిపాడు. మా కుటుంబం అంతా చాలా సంతోషంగా ఉన్నాం. ఎలాంటి సమస్యలు లేవు. నేను ఐశ్వర్యరాయ్ ను స్విట్జర్ లాండ్ లో 1995లో ఫస్ట్ -టైమ్ కలిశాను. అప్పుడే ఆమె నాకు ఎంతో నచ్చింది. ఫస్ట్ టైమ్ మేం డిన్నర్ కు వెళ్లాం. అప్పటి నుంచే ఇద్దరి మధ్య క్లోజ్ నెస్ పెరిగింది. ఆమె వ్యక్తిత్వం అంటే నాకు ఎంతో ఇష్టం. మా నాన్నగారి సినిమాల్లో నటిస్తుందని తెలిసి ఇంకా సంతోషించాను. మెల్లిమెల్లిగా ఇద్దరం ఒకరికొకరం అర్థం అయ్యాం. మా ఇద్దరి మధ్య అప్పుడు ఎంత ప్రేమ ఉందో ఇప్పుడు కూడా అంతే ఉంది. ఎప్పటికీ మేమంతా కలిసే ఉంటాం. నా కూతురు ఆరాధ్య అంటే మాకు ఎంతో ఇష్టం. ఇప్పటికీ ఆమెకు ఫోన్ లేదు. ఆమె మా ఇంటి గౌరవాన్ని కాపాడుతోంది. ఆమె ఎదుగుదల పట్ల మేం ఎంతో సంతోషంగా ఉన్నాం. ఎప్పటికీ ఆమె వ్యక్తిత్వానికి మేం గౌరవం ఇస్తూనే ఉంటాం అని చెప్పారు అభిషేక్ బచ్చన్.

## రజనీ సినిమాలో గెస్ట్ రోల్ కోసం ముంబై తారల ఆసక్తి



సౌత్ హీరోలు నార్త్‌లో సిసినిమాలు చేయాలనుకోవం కామన్. అయితే ఇప్పుడు ముంబయి స్టార్ హీరోలు దక్షిణాది చిత్రాల్లో వర్క్ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. సల్మాన్, అమితాబ్, సైఫ్, అక్షయ్, అజయ్ దేవగన్ స్టార్స్ టాలీవుడ్ తెరంగేట్రం జరిపోయింది. కానీ వీరంతా వివిధ స్టార్స్‌తో వర్క్ చేశారు. కానీ కేవలం ఒక్క రజనీకాంత్ కోసం నార్త్ స్టార్ హీరోలు క్యూ కట్టడమంటే మామూలు విషయం కాదు. ఒకప్పుడు బాలీవుడ్‌లో సౌత్ హీరోలు పెద్దగా క్లిక్ అవ్వని టైంలో రజనీకాంత్ తన మార్క్ క్రియేట్ చేసి తనకంటూ ఓన్ మార్కెట్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రజెంట్ కోలీవుడ్ డబ్బింగ్ చిత్రాలతోనే హిందీ ఆడియన్స్‌ను పలకరిస్తున్నారు. రజనీ.. ఇప్పుడు బీటౌన్ స్టార్ హీరోలకు కోలీవుడ్‌లో ఐడెండిటీని క్రియేట్ చేస్తున్నాడు. వెట్టయాన్‌తో తొలిసారిగా తమిళ తంబీలను పలకరించాడు బిగ్ బి. 33 ఏళ్ల తర్వాత లెజెండరీ యాక్టర్లు తెరపై కనిపించారు. బొమ్మ బ్లాక్ బస్టర్ అయ్యింటే ఈ ఆనందం డబుల్ ఉండేది. కానీ ఫ్లాప్ వల్ల బిగ్ బి కనిపించినా.. ఉపయోగం లేకుండా పోయింది. ఇప్పటి వరకు సౌత్ మొహమే చూడని అమీర్ ఖాన్ రజనీకాంత్ మూవీతోనే కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వస్తోన్న కూలీలో ఓ స్పెషల్ రోల్ చేయబోతున్నాడు. దహ అనే క్యారెక్టర్ చేస్తున్నట్లు- రీసెంట్లీ- పోస్టర్ పంచుకుంది యూనిట్. సుమారు 15 నిముషాలు కనిపించబోతున్నాడని టాక్. 1995లో వచ్చిన ఆటంక్ హి ఆటంక్ తర్వాత అంటే 30 ఇయర్స్ తర్వాత ఈ ఇద్దరు స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నారు. ఈ ఇద్దరే కాదు షారూఖ్ ఖాన్ ను కూడా రజనీ కోసం పట్టుకు రాబోతున్నాడట నెల్సన్ దిలీప్ కుమార్. జైలర్ 2లో క్యామియో రోల్ కోసం అప్రోచ్ అయ్యారని తెలుస్తోంది.

## హీరోగా వస్తున్న టూరిస్ట్ ఫ్యామిలీ డైరెక్టర్




టూరిస్ట్ ఫ్యామిలీ సినిమాతో మొదటి చిత్రంతోనే బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు అభిషన్ జీవింత్. శశి కుమార్, సిమ్రాన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ చిత్రం తమిళంలో రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా తర్వాత అభిషన్ మరో సినిమాను తెరకెక్కిస్తాడు అనుకుంటే హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. అభిషన్ హీరోగా అరంగేట్రం చేయబోతున్న ఈ సినిమాకు 'కరెక్టెడ్ మచ్చి' అనే టైటిల్ పెట్టినట్లు తెలుస్తుంది. ఇందులో మలయాళ నటి అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించబోతున్నట్లు- సమాచారం. అభిషన్ జీవింత్ 'టూరిస్ట్ ఫ్యామిలీ' సినిమాలో ఒక చిన్న పాత్రలో నటించిన విషయం తెలిసిందే. చేసింది చిన్న పాత్రే అయిన తన నటనతో అందరిని మెప్పించాడు. అయితే ఇప్పుడు పూర్తిస్థాయి నటుడిగా మారుతుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. 'కరెక్టెడ్ మచ్చి' సినిమాకు టూరిస్ట్ ఫ్యామిలీ చిత్రానికి కో-డైరెక్టర్‌గా పనిచేసిన అభిషన్ సహచరుడు దర్శకత్వం వహించనున్నారని టాక్. ఈ ప్రాజెక్ట్ ప్రారంభ దశలో ఉందని, త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. అనస్వర రాజన్ సూపర్ శర, థగ్స్, రేఖచిత్రం, పైంకీలి వంటి చిత్రాలతో గుర్తింపు పొందింది.

# అద్భుతంగా రాణించిన మహమ్మద్ సిరాజ్



ప్రస్తుతం భారత్, ఇంగ్లాండ్ మధ్య రెండో టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. భారత్ 244 పరుగుల ఆధిక్యంలో ఉంది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత జట్టు 587 పరుగులు చేసి ఇంగ్లాండ్‌ను తొలి ఇన్నింగ్స్‌లో 407 పరుగుల వద్ద నిలిపింది. మొహమ్మద్ సిరాజ్ చిచ్చుర పిడుగులా ఇంగ్లీష్ జట్టుపై విరుచుకుపడ్డాడు. 19.3 ఓవర్లలో కేవలం 70 పరుగులకు 6 వికెట్లు పడగొట్టాడు. సిరాజ్ ఇప్పటివరకు భారత్ తరపున 37 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 102 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లాండ్‌పై అద్భుతంగా బౌలింగ్ చేయడం ద్వారా సిరాజ్ తన కెరీర్‌లో నాలుగో 5 వికెట్ల ఘనతను సాధించాడు. సిరాజ్ గతంలో ఆస్ట్రేలియా, వెస్టిండీస్, దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లలో ఐదు వికెట్లు తీసిన ఘనతను సాధించాడు. 4 సంవత్సరాల క్రితం బ్రిస్బేన్‌లో ఆస్ట్రేలియాపై తొలిసారిగా ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టాడు.జూలై 2023లోనూ మొహమ్మద్ సిరాజ్ వెస్టిండీస్‌పై అద్భుతంగా రాణించి 5 వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత సిరాజ్ 2024 జనవరిలో దక్షిణాఫ్రికాపై కేవలం 15 పరుగులకు 6 వికెట్లు తీసుకున్నాడు. ఇప్పటివరకు అతని టెస్ట్ కెరీర్‌లో ఇవి అత్యుత్తమ గణాంకాలు. ఇప్పుడు మియాన్ భాయ్ ఇంగ్లాండ్‌పై కూడా తన బౌలింగ్ సత్తాను మరోసారి చాటుకున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లో సిరాజ్ ఓపెనర్ జాక్ క్రౌలీని పెవిలియన్‌కు పంపించాడు. జో రూట్, బెన్ స్టోక్స్ వంటి దిగ్గజ బ్యాట్స్‌మెన్ వికెట్లను టపా టపా పడగొట్టాడు. హైదరాబాద్ కు చెందిన ఈ ఫాస్ట్ బౌలర్ షోయబ్ బషీర్, బ్రైడాన్ కార్స్, జోష్ టంగ్‌లను కూడా తన ప్రదర్శనతో మోకరిల్లేలా చేశాడు.తొలి ఇన్నింగ్స్‌లో స్కోరు బోర్డులో 587 పరుగులు నమోదు చేయడం ద్వారా భారత జట్టు మ్యాచ్‌పై తన పట్టును బలోపేతం చేసుకుంది. ఇంగ్లాండ్ బ్యాటింగ్‌కు దిగినప్పుడు, వారు కేవలం 85 పరుగులకే 5 వికెట్లు కోల్పోయారు. అయితే, హ్యారీ బ్రూక్ , జేమీ స్మిత్ దూకుడుగా బ్యాటింగ్ చేసి ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌ను తిరిగి ట్రాక్‌లోకి తెచ్చారు. ఇంగ్లీష్ జట్టు 407 పరుగులకు ఆలౌట్ అయింది. మూడో రోజు ముగిసే సమయానికి భారత్ తన రెండో ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ నష్టానికి 64 పరుగులు చేసింది. ప్రస్తుతం భారత్ 244 పరుగుల ఆధిక్యంలో ఉంది. నాల్గవ రోజు వారు బ్యాటింగ్‌కు దిగినప్పుడు, ఇంగ్లాండ్‌కు భారీ లక్ష్యాన్ని అందించడమే వారి లక్ష్యం.

## స్మిత్, బ్రూక్ సెంచరీల మోత

ఎడ్జ్‌బాస్టన్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌కు ఇంగ్లాండ్ ధీటుగా బదులిస్తోంది. మూడో రోజు టీ బ్రేక్ సమయానికి 355-5తో పటిష్ఠ స్థితిలో నిలిచింది. యంగ్ బ్యాటర్లు హ్యారీ బ్రూక్ (140), జేమీ స్మిత్ (157) క్రీజులో ఉన్నారు. ఈ ఇద్దరూ భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటు స్కోర్ బోర్డును ముందుకు నడిపించారు. ఈ క్రమంలోనే సెంచరీల కూడా పూర్తి చేసుకున్నారు. దీంతో స్మిత్, బ్రూక్ అరుదైన రికార్డులు సాధించారు.24ఏళ్ల స్మిత్? ఈ మ్యాచ్?లో అదిరే ఘనత సాధించాడు. స్టోక్స్ ఔట్? అయ్యాక క్రీజులోకి వచ్చిన స్మిత్ దూకుడుగా ఆడాడు. ఎడాపెడా బౌండరీలతో టీమ్ఇండియా బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 80 బంతుల్లోనే శతకం పూర్తి చేశాడు. ఇందులో 17 ఫోర్లు ఉండడం విశేషం. ఈ క్రమంలోనే టెస్టు క్రికెట్ హిస్టరీలో ఇంగ్లాండ్? తరఫున వేగవంతమైన శతకం బాదిన మూడో బ్యాటర్?గా రికార్డ్ కొట్టాడు. ఈ లిస్ట్?లో గిల్?బెర్ట్ జెసిప్ (76 బంతుల్లో), జానీ బెయిర్ స్టో (77 బంతుల్లో) సెంచరీలు నమోదు చేశారు.అలాగే ఇంగ్లాండ్ వికెట్ కీపర్ భారత్?పై టెస్టుల్లో సెంచరీ చేయడం గత 14ఏళ్లలో ఇదే తొలిసారి కావడం విశేషం. 14ఏళ్ల తర్వాత టీమ్ఇండియాపై సెంచరీ బాదిన బ్యాటర్?గా కీపర్ స్మిత్ ఘనత సాధించాడు. చివరిసారిగా భారత్?పై 2011లో లార్డ్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో వికెట్ కీపర్ మ్యాట్ ప్రియర్ (103 పరుగులు) సెంచరీ నమోదు చేశాడు. స్మిత్? మాత్రమే కాదు ఈ ఇన్నింగ్స్?లో బ్రూక్ సైతం సూపర్ ఇన్నింగ్స్?తో ఆకట్టుకున్నాడు. అతడు కూడా సెంచరీ బాదాడు. తన కెరీర్?లో ఇది అతడికి తొమ్మిదో శతకం నమోదు చేశాడు. ఈ క్రమంలోనే బ్రూక్ టెస్టుల్లో 2500 పరుగులు పూర్తి చేసుకన్నాడు. 44 ఇన్నింగ్స్?ల్లో బ్రూక్ 2832 బంతుల్లోనే ఈ మైలురాయి అందుకున్నాడు. దీంతో ఇంగ్లాండ్ తరపున అత్యంత వేగంగా (బంతుల పరంగా) 2500 టెస్టు పరుగులు పూర్తి చేసిన బ్యాటర్?గా రికార్డ్ కొట్టాడు.అలాగే ఇంగ్లాండ్ తరఫున అత్యంత వేగంగా 9 సెంచరీలు బాదిన మూడో బ్యాటర్?గానూ నిలిచాడు. బ్రూక్ 44 ఇన్నింగ్స్?లో ఈ ఘనత సాధించాడు.

## ఓ భామ అయ్యో రామ అంటోన్న సుహాస్ ..




సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధ దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. జులై 11న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం నుంచి తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.ట్రైలర్ చూస్తుంటే.. ఇదొక క్యూట్ అండ్ ఎంటర్-టైనింగ్ లవ్‌స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్‌లోని ప్రతి ఫ్రేమ్ కలర్‌ఫుల్‌గా ఉంది. సుహాస్ ఎంతో ఎనర్జీగా కనిపించాడు. హీరోయిన్ మాళవిక, హీరో సుహాస్ మధ్య వచ్చే సన్నివేశాలు ఎంతో వినోదాన్ని పంచాయి. ఇక ఈ చిత్రంలో దర్శకులు హరీశ్ శంకర్, మారుతి అతిథి పాత్రల్లో మెరవబోతున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609